## మేడారం మహాజాతరకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

- సీఎం క్యాంపు కార్యాలయంలో జాతర క్యాలెండర్ ఆవిష్కరణ
- పాల్గొన్న మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి,ఎంపీలు బలరాం నాయక్, హనుమంతరావు
- పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో ఆహ్వానం
- ఈ నెల 27 నుంచి 30 వరకు మేడారం మహాజాతర నిర్వహణ
- తప్పకుండా జాతరకు వస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి

9 లో



DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 06-01-2026

# ఇసుక చోరులు

## రాత్రింబవళ్లు తోడేస్తున్నారు

### చింతిరియాల కేంద్రంగా ఇసుక అక్రమ రవాణ





- అనుమతులేకుండా అనధికార ర్యాంపు
- పట్ట పగలు ట్రాక్టర్లతో రవాణా చేస్తున్న కేసులుండవు
- అధికారుల కనుసన్నల్లోనే అవినీతి తంతు
- అక్రమ రవాణ వెనుక అధికార ర్యాంపు నిర్వాహకులు
- ముడుపులతో అధికారుల మౌనం
- ప్రభుత్వాదాయానికి భారీగా గండి
- అడుగంటుతున్న భూగర్భజలాలు
- ప్రశ్నార్థకంగా భావితరాల భవిష్యత్తు

2 లో

భద్రాచలం,జనవరి 5,(డిడి9 వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో చింతిరియాల వద్ద ఇసుక ర్యాంపు లో ఇసుకను అక్రమంగ తరలించడం చర్చనీయాంశం అయ్యింది, ఈ అక్రమ రవాణ వెనుక లక్షల రూపాయలు చేతులు మారినట్లు గా తెలు స్తోంది,ఈ అక్రమ రవాణాకు ప్రధాన సూత్రధారులు అధికార ర్యాంపు నిర్వాహకులు అవ్వడమే విశేషం ఇంత బహిరంగంగానే పట్టపగలే ట్రాక్టర్ ల ద్వారా ఇసుక అక్రమ రవాణ సాగిస్తున్న అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో వారి చిత్త శుద్ధికి నిదర్శనం.ఈ ర్యాంపు కి ఎటువంటి అనుమతులు లేకపోయినప్పటికీ ట్రాక్టర్ లతో రాత్రింబవళ్లు ఇసుక ను నిత్యం అక్రమంగా తోడేస్తున్న పట్టించుకునే నాదుడే కరువయ్యాడు.

## పాడైన పైప్‌లైన్లు

### పట్టించుకోని అధికారులు

- రెడ్డిగూడెంలో తాగునీటి సమస్య
- మిషన్ భగీరథ నీరు లేక అల్లాడుతున్న ప్రజలు



14 లో



10 లో

## ప్రజా సమస్యలపై దృష్టి సారించిన సర్పంచ్..

- దీర్ఘకాలంగా మంచినీటి సమస్యతో బాధపడుతున్న గ్రామస్తులు.
- తక్షణ మరమ్మత్తులు చేపించిన సర్పంచ్.

## ఈనెల 8న భద్రాచలంలో 'ఫుడ్ లైసెన్స్' మేళా

- ఐటీడీఏ గిరిజన భవనంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: ఐటీడీఏ పీఓ బి. రాహుల్



15 లో





# ఇసుక చోరులు

## రాత్రింబవళ్లు తోడేస్తున్నారు

### చింతిరియాల కేంద్రంగా ఇసుక అక్రమ రవాణ

- అనుమతులేకుండా అనధికార ర్యాంపు
- పట్ట పగలు ట్రాక్టర్లతో రవాణా చేస్తున్న కేసులుండవు
- అధికారుల కనుసన్నల్లోనే అవినీతి తంతు
- అక్రమ రవాణ వెనుక అధికార ర్యాంపు నిర్వాహకులు
- ముడుపులతో అధికారుల మౌనం
- ప్రభుత్వాదాయానికి భారీగా గండి
- అడుగంటుతున్న భూగర్భజలాలు
- ప్రశ్నార్థకంగా భావితరాల భవిష్యత్తు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో చింతిరియాల వద్ద ఇసుక ర్యాంపు లో ఇసుకను అక్రమంగ తరలించడం చర్చనీయాంశం అయ్యింది, ఈ అక్రమ రవాణ వెనుక లక్షల రూపా యలు చేతులు మారినట్లు గా తెలు స్తోంది,ఈ అక్రమ రవాణాకు ప్రధాన సూత్రధారులు అధికార ర్యాంపు నిర్వాహ కులు అవ్వడమే విశేషం ఇంత బహిరం గంగానే పట్టపగలే ట్రాక్టర్ ల ద్వారా ఇసుక అక్రమ రవాణ సాగిస్తున్న అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో వారి చిత్త శుద్ధికి నిదర్శనం.ఈ ర్యాంపు కి ఎటువంటి అనుమతులు లేకపోయినప్పటికీ ట్రాక్టర్ లతో రాత్రింబవళ్లు ఇసుక ను నిత్యం అక్రమంగా తోడేస్తున్న పట్టించుకునే నాదుడే కరువయ్యాడు.

**భద్రాచలం,జనవరి 5,(డిడి9 వార్త)**

ఈ తంతు పట్టపగలే అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడం పై పలు అనుమానాలకు తావిస్తుంది.

ఒక వైపు ప్రభుత్వం అధికార పూర్వకంగా ఇచ్చిన ఇసుక క్వారీల కారణంగానే ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అంటూ వాపోతుంటే రేపటి భవిష్యత్తు అంధకారంలో కూరుకుపోతుందనే ఆవేదన వ్యక్తం ప్రతి ఒక్కరి మదిని కలచివేస్తోంది.అధికార ఇసుక ర్యాంపు నిర్వాహకులే ఈ అక్రమ మార్గానికి తెరలేపడం కొసమెరుపు ఇసుక రవాణతో ఇప్పటికే రోడ్లు,ఆ రోగ్యాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చింతిరియాల గ్రామం మీదుగా నిరంతరాయంగా సాగుతున్న ట్రాక్టర్ల రాకపోకల వల్ల భారీగా దుమ్ము ధూళి రేగుతోంది. ఈ ధూళి ఇళ్లలోకి చేరుతుండటంతో వృద్ధులు, చిన్నపిల్లలు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యల బారిన పడుతున్నాట్లు వారు వాపోతున్నారు ప్రధాన రహదారిపై నడవాల న్నా, ఇంటి బయటకు రావాలన్నా గ్రామస్థులు బెంబేలెత్తిపోతున్నారు. కళ్లెదుటే అక్రమ రవాణా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇసుక క్వారీలకు వ్యతిరేకంగా ప్రజలు నిరసన చేపడుతూ ఇసుక రవాణ నిలిపివేయాలని ఇసుక మాఫియా ను తరిమి కొట్టాలని ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్న విషయం నిత్యం





ప్రజలు ఇసుక రవాణ వ్యతిరేకంగా చేపడుతున్న కార్యక్రమాలు ద్వారా మన అందరికీ విదితమే,ఇది సరిపోదు అన్నట్లుగా ఇసుక అధికార ర్యాంపుల నిర్వాహకులు వారికి కేటాయించిన ర్యాంపుల్లోనే కాకుండా అనధికార ర్యాంపు ను ఏర్పాటు చేసుకుని అసల అనుమతులే లేకుండా ఉన్న ఇసుకను అక్రమంగా తోడేళ్లుగా తోడుతున్నారు. ఇసుకాసురులు చేస్తున్న అవినీతి గుడిని గుడిలో లింగాన్ని మింగిన చందాగా అధికార క్వారీల వల్ల వచ్చే కోట్లరూపాయల ఆదాయం సరిపోక అనధికారకంగా ర్యాంపు మాదిరిగా ఏర్పాటు చేసి ట్రాక్టర్ ల ద్వారా రవాణ సాగిస్తూ లక్షల రూపాయలు గడిస్తూ ప్రభుత్వాదాయానికి భారీగా గండి కొడుతున్నారు రాత్రింబవళ్లు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆ శాఖాధికారులు మాత్రం చర్యలు చేపట్టకపోవడంతో ఇసుక అక్రమార్కులు కు ఆయా శాఖాధికారులకు అవినీతి అంటించా రని వాదనలు వినిపిస్తున్నాయి ముడుపులు పూర్తి స్థాయిలో ముట్టడం కారణంగానే చర్యలు తీసుకో వడం లేదని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి అదేంటో సామాన్యుడు తట్టడు ఇసుక తీసుకుంటే ఇళ్లు పీకి పందిరేసినట్టుగా వారి పై కేసులు బనాయించి చేసే రచ్చ వ్యవహరించే అధికారుల తీరు పట్టపగలే అక్రమ రవాణ సాగుతున్న వారిని పట్టుకుని కేసులు పెట్టి వారి వాహనాలు సీజ్ చేసి అధికార ర్యాంపుల లైసెన్స్ లు సైతం రద్దు చేయాల్సింది పోయి అధికారులు అక్రమార్కులు కొమ్ముకాయడం వెనుక భారీ స్థాయిలో చేతులు మారినట్లుగా వస్తున్న ఆరోపణలకు బలం చేకూ రుతుంది అసలే ఇసుక పేరు ఎత్తితేనే మండిపో తున్న ఈ ప్రాంత ప్రజలకి అక్రమ ఇసుక రవాణ దారులతో అధికారుల కుదుర్చుకున్న ఒప్పందం బహిర్గతం అవుతుండడంతో అధికారుల పై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అశ్వా పురం నలు వైపుల ఫ్యాక్టరీ లతో కలుషితం అయ్యి ఇప్పటికే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే రేపటి తరానికి అందాల్సిన సహజ వనరులు ఇసుకను తోడేసి ప్రకృతి ని నాశనం చేస్తే,కావా ల్సిన వాయువు ను కూడా కొనుక్కునే పరిస్థితి అది కృత్రిమంగా తయారు చేస్తే గానీ మనుగడ సాగిం చలేమని నిపుణులు హెచ్చరిస్తున్నారు

# గురుకుల ప్రవేశ పరీక్ష 2026 కు దరఖాస్తులకు ఆహ్వానం

- **దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జనవరి 21 ప్రవేశ పరీక్ష 2026 ఫిబ్రవరి 22**
- **ములుగు జిల్లా డి సి వో డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2026 ద్వారా 2026 27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు ములుగు జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ట్రైబల్ వెల్ఫేర్ బీసీ వెల్ఫేర్ మైనారిటీ రెసిడెన్షియల్ సంస్థల ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలలో ప్రవేశాలు కల్పించబడతాయని తెలిపారు ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22 2026 ఆదివారం ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తారని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జనవరి 21 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య నాణ్యమైన భోజనం వసతి పుస్తకాలు యూనిఫాంలో క్రీడ సామాగ్రితో పాటు ఐఐటి నీట్ సి యుఈటీ వంటి జాతీయస్థాయి పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు తెలిపారు. దరఖాస్తులు పూర్తిగా ఆన్లైన్ విధానంలో స్వీకరించబడతాయని అర్హత కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు అధికారిక వెబ్సైట్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ప్రవేశాలు మెరిట్ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ఇవ్వబడతాయని తెలిపారు. ములుగు జిల్లా పరిధిలోని అర్హత కలిగిన విద్యార్థులు విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'రోబోటిక్స్'పై వర్క్‌షాప్

- **విద్యార్థులకు ఆర్డినో ప్యానల్ నమూనాల తయారీపై శిక్షణ**
- **శిక్షణ ఇచ్చే విద్యార్థులకు రూ. 1200 పారితోషికం: సోహం అకాడమీ**




**భద్రాచలం, జనవరి 05 ( డిడి9 వార్త )**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు 'రోబోటిక్స్' అంశంపై సోమవారం ఒక రోజు వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన 'సోహం' అకాడమీ ప్రతినిధి శ్రీ పవన్ ముఖ్య వక్తగా (రిసోర్స్ పర్సన్) హాజరయ్యారు.

**నైపుణ్యాల పెంపొందేలా శిక్షణ**

ఈ సందర్భంగా పవన్ విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాముఖ్యతను వివరిస్తూనే, ఆర్డినో ప్యానల్ (Arduino Panel) ఉపయోగించి వివిధ రకాల రోబోటిక్ మోడల్స్ ఎలా తయారు చేయాలనే అంశంపై ప్రత్యక్షంగా శిక్షణ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా భవిష్యత్తులో మెరుగైన అవకాశాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

**శిక్షణ ఇస్తూనే సంపాదన**

ఈ శిక్షణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోహం అకాడమీ ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పించింది. ఆసక్తి గల విద్యార్థులు సమీపంలోని పాఠశాలలకు వెళ్లి అక్కడి విద్యార్థులకు రోబోటిక్స్ గురించి అవగాహన కల్పిస్తే, వారికి రోజుకు రూ. 1200 చొప్పున పారితోషికం అందజేస్తామని పవన్ ప్రకటించారు. దీనివల్ల విద్యార్థుల్లో జ్ఞానం పెంపొందడమే కాకుండా ఆర్థికంగానూ ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ బి. వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల అధ్యాపకులు, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. నూతన సాంకేతికతపై ఇటువంటి వర్క్‌షాప్‌లు నిర్వహించడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# ములుగు యువతకు మెగా అవకాశాలు

- **భూక్య జంపన్న ఆధ్వర్యంలో విజయవంతమైన మెగా జాబ్ మేళా**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా జిల్లాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపే దిశగా నిర్వహించిన ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతమైంది.22 ప్రముఖ కంపెనీల భాగస్వామ్యం ఈ మెగా జాబ్ మేళాకు జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు పాల్గొనడం విశేషం. వివిధ రంగాలకు చెందిన సంస్థలు యువతీయువకుల నైపుణ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించి, ఉద్యోగ అవకాశాలపై స్పష్టత ఇచ్చాయి. గ్రామీణ ప్రాంత యువతకు పెద్ద కంపెనీలతో నేరుగా ఇంటర్వ్యూ అవకాశం కల్పించడం ఈ మేళాకు ప్రత్యేకతగా నిలిచింది.

**జిల్లా నలుమూలల నుంచి యువత వెల్లువ**

ములుగు జిల్లా పరిధిలోని ఏటూర్ నాగారం, కన్నాయిగూడెం, వెంకటాపూర్, మల్లంపల్లితో పాటు పలు మండలాలు, గ్రామాల నుంచి సుమారు 223 మంది యువతీయువకులు ఈ జాబ్ మేళాకు హాజరయ్యారు. విద్యార్హతలు, సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్‌స్‌ను ఆధారంగా చేసుకుని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.దీనిలో వివిధ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూల అనంతరం 45 మంది అభ్యర్థులు ఎంపికకావడం మేళా విజయాన్ని చాటింది. ముఖ్యంగా ఎంపికైన వారిలో కొంతమందికి వెంటనే అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేయడం యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఇది జాబ్ మేళా నమ్మకాన్ని మరింత బలపరిచింది.

**యువతలో ఆశలు... నిర్వాహకుల్లో సంతృప్తి**

గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాల కొరత ఉన్నప్పటికీ, ఇలాంటి జాబ్ మేళాల ద్వారా యువతకు భవిష్యత్తుపై ఆశ కలుగుతుందని అభ్యర్థులు అభిప్రాయపడ్డారు. మొదటిసారి పెద్ద కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖీ మాట్లాడే అవకాశం లభించిందని పలువురు యువకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ ములుగు జిల్లా యువత ఉద్యోగాల కోసం వేరే ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి రాకుండా, జిల్లాలోనే ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యం అని అన్నారు. ఇలాంటి మెగా జాబ్ మేళాలను నిరంతరం నిర్వహిస్తాం" అని స్పష్టం చేశారు.



# మేడారం జాతర నేపథ్యంలో మల్లంపల్లి బ్రిడ్జి పనుల పరిశీలన

- **త్వరిత గతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి**
- **ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను దృష్టిలో ఉంచుకొని మల్లంపల్లి బ్రిడ్జి నిర్మాణ పనులను ఎస్ పి కేకాన్ సుధీర్ రామనాథ్ పరిశీలించారు. మేడారం జాతర సమయంలో భక్తులకు వాహన రాకపోకల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా బ్రిడ్జి పనులను అత్యంత సమర్థవంతంగా తక్కువ కాలంలో పూర్తిచేయాలని సంబంధిత అధికారులలైన జాతీయ రహదారి డి ఈ కిరణ్ కుమార్ మరియు ఏ ఈ చేతన్‌కు ఆదేశించారు. బ్రిడ్జి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించేందుకు తాను స్వయంగా మళ్ళీ వస్తానని అలాగే స్థానిక సీ ఐ, ఎస్ ఐ తరచూ పనుల స్థితిగతులను పరిశీలిస్తారని అలాగె తనకు ఎప్పటికప్పుడు నివేదికను సమర్పించాలని తెలిపారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్రిడ్జి పనులను వేగంగా పూర్తిచేసేలా చూస్తూ, భక్తులకు సురక్షితంగా, సాఫీగా వాహన రాకపోకలు జరిగేలా అన్ని చర్యలు చేపడుతున్నట్టు ఎస్పీ తెలియచేసారు.

ఈ కార్యక్రమం లో జాతీయ రహదారి శాఖ డీఈ కిరణ్ కుమార్, ఏఈ చేతన్ ములుగు సి ఐ సురేష్ ప్రోబెషనరీ ఎస్ ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# అనారోగ్యానికి గురైన జర్నలిస్టుకు చేయూత

- **36వేలు ఆర్థిక సహాయం అందజేసిన తోటి జర్నలిస్టులు.**

**డిడి9వార్త /పెద్దపల్లి జనవరి 6:**

ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ప్రాణాపాయస్థితిలో ప్రతిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ కలవేన రాజేందరుకు తోటి జర్నలిస్టులు అండగా నిలిచారు. వైద్య ఖర్చుల నిమిత్తం ప్రెస్ క్లబ్ పెద్దపల్లి తరపున రూ.36వేలు పోగుచేసి రాజేందర్ సతీమణికి అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిజాన్ని నమ్ముకొని పనిచేస్తున్న జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తోటివారి సహాయం లేకుండా వైద్యం చేయించుకొలేని దురావస్థలో దిక్కుతోచలేని స్థితిలో జర్నలిస్టులు ఉన్నారన్నారు. అత్యవసర సమయంలో వైద్యం చేయించుకోవాలంటే దిక్కులు చూడాల్సి వస్తుందని నిస్సహాయతను వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కరువయ్యిందని మండిపడ్డారు. జర్నలిస్టుల రక్షణ, వైద్యం, ఆర్థికపరంగా ఆదుకునేలా చట్టాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రాజేందర్ వైద్యం కోసం సహాయ సహకారాలు అందించిన ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు, శ్రేయోభిలాషులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బెజ్జంకి నరేష్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టులు లైశెట్టి రాజు, ఆరెల్ళి మల్లేష్, సాబీర్ పాషా ఉన్నారు.





# ములుగు జిల్లా పి.యస్.హెచ్. యం ఏ. టి.జి. కార్యవర్గ ఎన్నిక

- **జిల్లా అధ్యక్షుడిగా పి. శ్రీనివాస్ రెడ్డి**
- **జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఓదెల వేణుగోపాల్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు జిల్లా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ముఖ్య సమావేశం గోవిందరావుపేట పి. వి. ఆర్. కన్వెన్షన్ హాల్ లో నిర్వహించుకొని, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీ ములుగు జిల్లా అధ్యక్షులుగా పి. శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా యమ్. మధు, మహిళా ఉపాధ్యక్షులుగా జె. ప్రజ్ఞ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వి. వేణుగోపాల్, కోశాధికారిగా జె. నాగేశ్వర్‌రావు ఎన్నిక కావడం జరిగింది. పి.యస్.హెచ్. యమ్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల స్థాయిలో విద్యార్థులకు విలువలతో కూడిన, నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో పని చేయాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యవర్గ సభ్యులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.



# అంగన్వాడీలను సద్వినియోగం చేసుకోవాలి

- **లక్ష్మీదేవి పేట సర్పంచ్ బొమ్మ కంటి రమేష్ వంశావతి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
అంగన్వాడీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని లక్ష్మీదేవి పేట గ్రామ సర్పంచి బొమ్మ కంటి రమేష్ వంశావతి, ఉప సర్పంచ్ కొండ తిరుపతిలు అన్నారు. లక్ష్మీదేవి పేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో టీచర్ మద్దెల సంధ్య ఆధ్వర్యంలో పిల్లలకు సర్పంచి, ఉపసర్పంచ్ ల చేతుల మీదుగా యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు పిల్లలకు పౌష్టికాహారం అందించి వారికి మనోవికాసానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అంగన్వాడీల పటిష్ట నిర్వహణ కోసం మంత్రి సీతక్క ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి, సీనియర్ ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గోదావరిఖని స్టేడియంలో వెంకటస్వామి మెమోరియల్ టీ 20లీగ్

- **నల్గొండ విజేత శివుడుకి మాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు.**
- **గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారులని జాతీయ స్థాయిలో రాణించాలని వంశీ కృష్ణ పిలుపు.**

**డిడి9వార్త / రామగుండం జనవరి 6:**
రామగుండం ఎన్టీపీసీ మహాత్మా గాంధీ స్టేడియంలో జరుగుతున్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కాకా వెంకటస్వామి మెమోరియల్ టి 20 లీగ్ కు హాజరైన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ కు ఘన స్వాగతం పలికిన ఎన్టీపీసీ ఈడి చందన్ కుమార్ సమంత, అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నల్గొండ జిల్లాకు చెందిన శివుడు కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేసిన ఎంపీ వంశీకృష్ణ,గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి జాతీయ స్థాయికి పంపడమే మంత్రి వివేక్ వెంకటస్వామి లక్ష్యం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 100కు పైగా టి 20 లీగ్ పోటీలు జరుగుతున్నాయి,ఐపీఎల్ మ్యాచ్లకు తీసిపోకుండా క్రీడాకారులు తమ ప్రతిభను కనబరుస్తున్నారు,టి 20 లీగ్ మ్యాచ్ ల కోసం సహకరించిన ఎన్టిపిసి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.




# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను జిల్లాలో నిర్వహించడం జిల్లాకు గర్వకారణం...

- **కబడ్డీ పోటీల ఏర్పాట్లను పరిశీలనలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్***

**పినపాక, జనవరి 5 (డి డి 9వార్త)**
పినపాక మండలం ఏడుళ్ళ బయ్యారం గ్రామంలో ఈ నెల 7వ తేదీ నుండి ప్రారంభం కానున్న జాతీయ స్థాయి అండర్-17 బాలుర కబడ్డీ పోటీలకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్‌వి.పాటిల్ సోమవారం క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన పినపాక జెడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ ఆవరణలో కబడ్డీ పోటీల నిర్వహణ కోసం చేపడుతున్న ప్రాంగణ అభివృద్ధి పనులు, కబడ్డీ కోర్టుల నిర్మాణం, ప్రేక్షకుల గ్యాలరీలు, క్రీడాకారుల వసతి సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా, రవాణా సౌకర్యాలు, వైద్య సేవలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు, సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో కబడ్డీ వంటి ప్రముఖ క్రీడా పోటీలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా దేశవ్యాప్తంగా జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొచ్చే కార్యక్రమం కావడంతో ఎక్కడా చిన్న లోపం కూడా తలెత్తకుండా అత్యుత్తమ ప్రమాణాలతో పోటీలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. క్రీడాకారులు, కోచ్‌లు, సాంకేతిక నిపుణులు, రిఫరీలు, అధికారులు, మీడియా ప్రతినిధులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశమున్నందున ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.




క్రీడాకారుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహాల్లో పరిశుభ్రత, నాణ్యమైన భోజన ఏర్పాట్లు, స్వచ్ఛమైన తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని తెలిపారు. క్రీడాకారుల ఆరోగ్య భద్రత దృష్ట్యా 24 గంటల వైద్య సేవలు, అంబులెన్స్, ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వైద్య శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పోటీ ప్రాంగణం, వసతి ప్రాంతాలు, ప్రధాన రహదారులపై తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. అలాగే అగ్నిమాపక శాఖ సహకారంతో ఫైర్ సేఫ్టీ చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పోటీ ప్రాంగణం పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,**

"ఈ నెల 7వ తేదీ నుండి పినపాక మండలం ఏడుళ్ళ బయ్యారం గ్రామంలో జాతీయ స్థాయి అండర్-17 బాలుర కబడ్డీ పోటీలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ పోటీలు జిల్లాలో జరగడం జిల్లావాసులందరికీ గర్వకారణం. రాష్ట్రంలో కబడ్డీపై ఆసక్తి, అభిమానం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పోటీలకు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించాలి. దేశంలోని పలు రాష్ట్రాల నుండి వచ్చే క్రీడాకారులు, అధికారులు భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయాన్ని దర్శించుకునే అవకాశం కూడా కలుగుతుంది. అలాగే గోదావరి తీర ప్రాంతాల సహజ సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. పోటీల నిర్వహణకు సంబంధించి హైదరాబాద్‌కు చెందిన పలు ప్రముఖ సంస్థలు సి.ఎస్.ఆర్. ద్వారా విలువైన సహకారం అందిస్తున్నాయి. వారికి జిల్లా యంత్రాంగం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. క్రీడాకారులందరూ ఉత్సాహంగా పాల్గొని ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి తెలంగాణకు గోల్డ్ మెడల్ సాధించాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పోటీలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి అధికారి తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు.

ఈ పర్యటన లో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు....

# సింగరేణి నర్సరీలో ఏఐటీయూసీ నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

- **కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం – ఏఐటీయూసీ ఆర్జీ–1 అధ్యక్షులు ఎం.ఎ. గౌస్**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 05 (డిడి9 వార్త):**
రామగుండం: సింగరేణి ఆర్జీ-1 ఏరియా పరిధిలోని జీడీకే-1 ఇంక్లైన్ సమీపంలో ఉన్న నర్సరీలో పనిచేస్తున్న కార్మికుల ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆర్జీ-1 అధ్యక్షులు ఎం.ఎ. గౌస్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎం.ఎ. గౌస్ మాట్లాడుతూ... సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నర్సరీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు అవసరమైన మౌలిక



సదుపాయాలు కల్పించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన కోసం సంఘం ఎప్పటికప్పుడు పోరాటాలకు సిద్ధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నర్సరీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 5:**



సోమవారం నాడు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ , అన్ని విభాగాల అధికారులతో కలిసి కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సోమవారం మొత్తం ( 72 ) దరఖాస్తులు వచ్చాయని అందులో అందులో రెవిన్యూ శాఖ 35, మున్సిపాలిటీ 13, పంచాయతీ రాజ్ శాఖ 05, జిల్లా అభివృద్ధి సంస్థ 05, గృహ నిర్మాణ శాఖ 03, గిరిజన సంక్షేమ శాఖ 02 చొప్పున వివిధ శాఖలకు దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహ మూర్తి, జిల్లా ఉద్యానవన అధికారి జి. మరియన్నా, డిపిఓ హరిప్రసాద్, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనార్టీ అధికారులు శ్రీనివాస్, దేశీ రామ్ నాయక్, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ, సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ కృష్ణవేణి, సిపిఓ శ్రీనివాస్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హన్మనాయక్, వెల్ఫేర్ అధికారిని సబిత, సివిల్ సప్లై అధికారి రమేష్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రజిత, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాజేష్, అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇండ్ల పనుల్లో వేగం పెంచాలి

**భూపాలపల్లి జనవరి 5 ( డిడి 9 వార్త )**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు ఆయన జిల్లాలోని సంబంధిత శాఖ అధికారులు, ఎంపిడివోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సొంత గృహం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులలో వేగం వేగం పెంచాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 3,943 ఇండ్లకు మంజూరు కాగా, ఇప్పటివరకు 3,178 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని తెలిపారు. మంజూరు అయినా ప్రారంభం కానివి 765, బిలో

బేస్ మెంట్ దశలో 695, బేస్ మెంట్ దశలో 1,196 రూఫ్ దశలో 498, పూర్తి దశలో 762 ఉన్నాయని, మొత్తం 27 ఇండ్లు పూర్తి అయినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలో మొత్తం 3,107 ఇండ్లు మంజూరు కాగా,2,533 ఇండ్లకు మార్కౌట్ పూర్తి అయ్యిందని, నియోజకవర్గం లో ఇప్పటివరకు 26 ఇండ్లు పూర్తయ్యాయని తెలిపారు. మంథని నియోజకవర్గం పరిధిలో మొత్తం 836 ఇండ్లు మంజూరు కాగా,645 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని, ఈ నియోజకవర్గంలో ఒక ఇల్లు పూర్తయ్యిందని మిగిలిన వాటిని వేగవంతం చేయాలని ఆదేశించారు ఇండ్ల నిర్మాణం లో ఆలస్యం లేకుండా ప్రతి దశను క్రమబద్ధంగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. మిగిలిన ఇండ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణశాఖ పిడి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డీఈ శ్రీకాంత్, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా మాసోత్సవ ర్యాలీ

**చిట్యాల జనవరి 5 (డి డి 9 న్యూస్)**

చిట్యాల మండల కేంద్రంలో రోడ్డు భద్రతామాసోత్సవాలలో భాగంగా సోమవారం రోజు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, హైస్కూల్ విద్యార్థులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ తో కలిసి జిల్లా రవాణా అధికారి ( డిటిఓ ) మొహమ్మద్ సంధానీ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటించడం ద్వారా ప్రాణా పాయం నుండి తప్పించుకోవచ్చని సూచించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ ముద్ర ఉన్న హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. 18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, పిల్లలకు వాహనాలు ఇచ్చే తల్లి తండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త నిబంధనల ప్రకారం, ట్రాఫిక్ ఉల్లంఘనలకు జరిమానాలు భారీగా పెరిగాయని వివరించారు. ముఖ్యంగా హిట్ అండ్ రన్ కేసులలో కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రాణాలకు ముప్పని, మద్యం మత్తులో వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. వాహనంనడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. గూడ్స్ వాహనాలలో ప్రయాణించి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే భీమా వర్తించదు అని ఆయన వివరించారు. ర్యాలీ అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, రవాణా శాఖ అధికారులు, స్థానిక పోలీస్ అధికారులు కలిసి ప్రధాన కూడలి వద్ద మానవహారం గా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, రవాణా శాఖ ఏ ఎం వి ఐ లు సుందర్ లాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మియాపూర్ పోలీసులు ఏటీఎం దొంగ అరెస్ట్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99 వార్త(డిసెంబర్05)...**



డయల్.100 స్థానికులసమాచారంతో మియాపూర్ పోలీసులు సమాచారంతో దొంగతనానికి పాల్పడుతున్న నిందితుడిని సంఘటనా స్థలంలోనే అదుపులోకి తీసుకుని అప్రమత్తతను చాటుకున్నారు. మాదాపూర్ జోన్‌లోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హఫీజ్‌పేట్ ప్రాంతం,మార్తండనగర్‌లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం వద్ద 04.01.2026 రాత్రి సమయంలో దొంగతనం జరుగుతోందని పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని.ప్రాథమిక విచారణలో నిందితుడిని వి.కాటమయ్య (24)ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు అనంతపురం జిల్లా అక్కంపల్లి మండలం జార్జ్‌పేట్ గ్రామం వాసిగా పేర్కొన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు చట్టప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోలీసుల చాకచక్యంతో ఏటీఎం వద్ద పెద్ద నష్టం తప్పినట్లు మియాపూర్ ఏసీపీ సీహెచ్ వై.శ్రీనివాస్ కుమార్ తెలిపారు.ప్రజల భద్రతే లక్ష్యంగా డయల్-100 వచ్చే సమాచారం ప్రతిపై తక్షణ చర్యలు తీసుకుంటామని, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మియాపూర్ పోలీసులు భావిస్తున్నారు...

# 10 నుండి 13 వరకు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్ష

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2026 కు సంబంధించిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ ఎగ్జామ్స్ జనవరి 10వ తారీఖు నుండి 13వ తారీకు వరకు నిర్వహించబడును కావున టిసిసి ఆన్లైన్లో అప్లై చేసుకున్న విద్యార్థులు పైన తెలిపినటువంటి తారీకులలో ఎగ్జామ్స్కు అటెండ్ కావాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఏ సి జి ఈ ములుగు తెలియజేయడమైనది.

# విద్యుత్ అధికారుల పొలం బాట

- **వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి సమస్యల పరిష్కారం**
- **152 గురిగిన స్తంభాలు, 188 మధ్య స్తంభాలు ఏర్పాటు**
- **మోటర్లకు కెపాసిటర్లు అమర్చడం వల్ల ఎక్కువ కాలం మన్నిక**
- **25 ట్రాన్స్ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచాం**
- **ములుగు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆనందం**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి విద్యుత్ సమస్యలు ఏమున్నా కూడా వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని పెండింగ్ ఇంజనీర్ ఆనందం తెలిపారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకుగాను విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమం చేపట్టారని ఆయన అన్నారు. 152 ఒరిగిన విద్యుత్ స్తంభాలను, 188 మధ్య స్తంభాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. అలాగే విద్యుత్ స్తంభాల మధ్య ఉన్న వైబులు వేలాడుతుండడం వల్ల ప్రమాదాలు జరగకుండా ఉండేందుకుగాను వాటిని సరి చేశామని పేర్కొన్నారు. విద్యుత్ మోటర్లకు కెపాసిటర్ ఏర్పాటు చేయడం వల్ల వాటి మన్నిక పెరుగుతుందని రైతులు గమనించగలరని ఆయన సూచించారు. 9.1 మీటర్ల స్తంభాలు హార్వెస్టర్ల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నచోట తక్కువ ఎత్తులో ఉన్న లైన్ల స్థానంలో కొత్తగా పొడవైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామని ఆనందం తెలిపారు. రైతులకు ఎటువంటి విద్యుత్ ఇబ్బందులు ఏర్పడ్డ 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# రామప్పను సందర్శించిన రష్యా దేశస్తులు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని సోమవారం రష్యా దేశానికి చెందిన ఇరినా, అమీయాలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో పూజలు నిర్వహించగా అర్చకులు హరీష్ శర్మ ఉమా శంకర్లు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్రను శిల్పకళా వైభవం గురించి టూరిజం గోరంటల విజయ్ కుమార్ కి వివరించగా ఆసక్తి గా తిలకించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట పురావస్తు, దేవాదాయ శాఖల సిబ్బంది టూరిస్ట్ పోలీసులు ఉన్నారు.



# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

**డిడి9 వార్త జనవరి 5 కారేపల్లి:**

మండల పరిధిలోని భాగ్యనర్ తండా బొట్రాస్ కుంట వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో గత 41 రోజుల నుండి దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇరుముడి కార్యక్రమానికి మాజీ వైర శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీక్ష తీసుకున్న స్వాములు ఎంతో కఠోరంగా భక్తి పూలతో ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గాన్ని ఎంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావురి శ్రీనివాస రావు, మండల నాయకులు అజ్మీర వీరన్న, గుగులోత్ సురేష్, స్వాములు భూక్య కిషన్ గురుస్వామి, భూక్యా రాంకిషోర్ స్వామి, గుగులోత్ హారు స్వామి, బానోత్ రాజేష్ స్వామి, గుగులోత్ సాయి స్వామి, బానోత్ హున్య స్వామి, మధు స్వామి, కల్యాణ్ స్వామి, బాణోత్ సురేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళకు కుట్టు మిషన్ వితరణ

**వైరా, జనవరి 5,డిడి 9 వార్త :**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం సాయిబాబా మందిరం లో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై. బుచ్చి రామరావు ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ చేతుల మీదగా ఇందిరమ్మ కాలనీకి చెందిన నిరుపేద మహిళ కు కుట్టు మిషన్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయితీతో కూడిన కుట్టు మిషన్లను అనేక మందికి అందించామని ప్రతి ఒక్కరు దీన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబ పోషణకు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడ పాటి ప్రభాకర్ రావు, జోన్ చైర్మన్ జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, చింతోజు నాగేశ్వర రావు, రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు పాల్గొన్నారు.




# సావిత్రిబాయి పూలే ని ఆదర్శంగా తీసుకోవాలి మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

జలవిజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొయ్యడ మల్లయ్య అధ్యక్షతన సావిత్రిబాయి పూలే 196వ జన్మదిన వేడుకలు ఆశ్రమ హై స్కూల్ తాడువాయి పాఠశాలలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు జిల్లా స్థాయిలో ఉత్తమ సేవలందించిన వారికి ప్రతి మండలం నుండి ఇద్దరు చొప్పున మొత్తం 20 మందికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రేగా కళ్యాణి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే గారిని ఆదర్శంగా తీసుకోవాలని సమాజంలో ఎన్నో కష్టాలకు సామాజిక రుగ్మతలకు ఎదురు నిలిచి బాలిక విద్య కోసం 42 పాఠశాలల ను స్థాపించి బాలికల విద్యను ప్రోత్సహించిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు, ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చెంచయ్య మాట్లాడుతూ విద్యార్థులు సైంటిఫిక్ టెంపర్ పెంచు కోవాలని,శాస్త్రీయ అవగాహన



కలిగి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను అధిక సంఖ్యలో సన్మానం చేయడం సంతోషం అని స్కూల్ లు విద్యార్థులు సమర్థవంతంగా సమస్యలు ఎదుర్కొనేలా సావిత్రి బాయి పూలే ను చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి రాష్ట్ర కార్యదర్శి చెంచయ్య డీసీఈబీ సెక్రటరీ సూర్యనారాయణ ఏ ఎం ఓ శామ్ సుందర్ రెడ్డి, బద్దం లక్ష్మా రెడ్డి , రేవతి నాయకులు వాసుదేవ రెడ్డి, వెంకటస్వామి, టిపిటిఎఫ్ నాయకులు చెకుముకి కన్వీనర్ పల్లె నాగరాజు నాయకులు జనగాం బాబురావు డిటిఎఫ్ నాయకులు రేగా నరేందర్, స్పెషల్ ఆఫీసర్లు లక్ష్మి పుష్పనీల మరియు సన్మాన గ్రహీతలు... మండలాల వారీగా 1.మంగపేట.. మండలం

**1.గంగాభవాని తెలుగు మంగపేట**

2. నాగలక్ష్మి హిందీ కమలాపురం

**2తాడ్వాయి మండలం**

1.పుష్పనీలా తాడువాయి
2.జక్కి మనెమ్మ ఎస్ జి టి కామారం
3.ఉషారాణి మాథ్స్ తాడ్వాయి

**3.వెంకటాపురం. మండలం**

1.తెల్లం పుష్పలత బేస్తగూడెం
2. శ్రీదేవి హిందీ వెంకటాపురం

**4.వాజెడు మండలం**

1.సుజాత వాజేడు
2.రమాదేవి ఎస్జీటీ జగన్నాధపురం

**5.కన్నాయి గూడెం మండలం**

1.అశ్విని కన్నాయి గూడెం
2.జమున మాథ్స్ గుర్రేవుల

**6.వెంకటాపూర్ మండలం**

1.ఠాగూర్ మంజుల ఎస్ఏ హిందీ
2.వసంత లక్ష్మి

**7.ములుగు మండలం**

1 లవనిక గర్ల్స్ ములుగు
2. సంగీత 3. బండారుపల్లి

**8.మల్లంపల్లి మండలం**

1. కృష్ణకుమారి ఎస్ జి టి ఎన్ టి పి ఎస్
2. శారద ఎస్జిటి ఎంపీపీ ఎస్ మల్లంపల్లి

**9.గోవిందరావు పేట్ మండలం**

1 వెంకటలక్ష్మి కేజీబీవీ గోవిందరావు పేట్
2.శ్రీదేవి

**10.ఏటూరునాగారం మండలం**

1. పాయం సరిత ఎస్జిటి శంకరాజు పల్లి
2. అరుణ ఏటూరునాగారం
3. నీలిమ (బుట్టాయిగూడెం)

యమున... కన్వీనర్
అనిత.. కో కన్వీనర్
ఇందిర.. కో కన్వీనర్
మహిళా సమతా విభాగం
జేవీవీ ములుగు జిల్లా కమిటీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


# షాద్‌నగర్ ముఖ్య కూడలి రోడ్డు విస్తరణకు

- **ప్రజా వాణి లోజిల్లా కలెక్టర్ కు ఆర్ న్ రాము,ఫిర్యాదు**
- **ఆర్ అండ్ బి అధికారులతో రిపోర్టు కోరిన జిల్లా కలెక్టర్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**డిడి99 వార్త(డిసెంబర్05)...**

షాద్‌నగర్ పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద రోడ్డు విస్తరణ చేపట్టకపోవడంతో వాహనాల రద్దీ తీవ్రంగా పెరిగి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని షాద్‌నగర్ పట్టణానికి చెందిన ఆర్.ఎన్.రాము ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఆయన వినతిపత్రం సమర్పించారు.ఆర్.ఎన్. రాము మాట్లాడుతూ, షాద్‌నగర్ ముఖ్య కూడలి ప్రాంతం పట్టణానికి కేంద్రబిందువుగా ఉండటంతో నిత్యం భారీ వాహన రాకపోకలు కొనసాగుతున్నాయని, రోడ్డు విస్తరణ లేకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తీవ్రరూపం దాల్చి ప్రమాదాలకు దారి తీస్తున్నాయని పేర్కొన్నారు.గతంలో పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు, వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేదని జిల్లా కలెక్టర్‌కు వివరించిన విషయం తెలిపారు .

వినతిపత్రంపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆర్ $ అండ్ బి అధికారులను పిలిపించి,షాద్‌నగర్ ముఖ్య కూడలి రోడ్డు విస్తరణపై తక్షణమే నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు ఆర్.ఎన్.రాము మీడియా తో తెలిపారు.అదేవిధంగా.హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లో ఉన్న ఆర్ అండ్ బి కార్యాలయంలో డీఈ ఈఈ, అధికారులకు కూడా వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు.రోడ్డు విస్తరణ మున్సిపల్ శాఖ పరిధిలోకి వస్తుందని. అయినప్పటికీ మున్సిపల్ అధికారులకు లేఖ రాసి రోడ్డు విస్తరణకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. షాద్‌నగర్ ముఖ్య కూడలి రోడ్డు విస్తరణపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించడంతో ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు




విస్తరణ జరుగుతుందనే నమ్మకం వ్యక్తం చేసిన ఆర్.ఎన్. రాము, తక్షణమే రోడ్డు విస్తరణ చేపట్టి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని,ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు...

# రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 5:**

రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయిచరణ్ అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని సోమవారం పట్టణంలో స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ ఆల్కహాల్ బ్రీత్ అనాలిసిస్ పరీక్ష నిర్వహించారు.వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్

ఎం వి ఐ సాయిచరణ్, వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ ఈ తనిఖీలో పాల్గొన్నారు.



# అటవీ భూముల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి..

- ఇసుక మాఫియాకు వంత పాడుతున్న అటవీ అధికారులు
- బినామీ పట్టాలతో అడవిని అమ్ముకుంటున్నారన్న ఆరోపణలు
- వన్యప్రాణుల సంరక్షణ పేరుతో అడవుల విధ్వంసం
- జలపాతాల పేరుతో అక్రమాలకు గేట్లు
- గిరిజన భూములపై అధికారుల కన్ను
- ఎఫ్‌డీఓ కార్యాలయం ముట్టడిస్తాం
- పూనెం సరోజ హెచ్చరిక



**మణుగూరు, జనవరి 5, డిడి9 వార్త**

పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు ఏరియాలో అటవీశాఖ అధికారుల ఆగడాలకు అడ్డులేకుండా పోతోందని.. అటవీ భూములను అక్రమంగా అమ్ముకుంటున్నారని, వన్యప్రాణులకు రక్షణ కల్పించాల్సిన అధికారులు కాసుల కక్కుర్తికి అడవులను ధ్వంసం చేస్తున్న వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ డిమాండ్ చేశారు. సోమవారం మణుగూరులోని రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ఇసుక అక్రమార్కుల కోసం అడవిని అమ్మేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోమన్నారు. మండలంలోని గనిబోయిన గుంపులో అటవీ భూమికి అక్రమంగా పట్టాలు ఎలా సృష్టించారో అటవీ శాఖ అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అటవీ భూముల అమ్మకాల వెనుక ఎంతటి వారున్న..వారి వెనుక ఎంతమంది అధికారుల హస్తం ఉందో అన్నీ బయటకు వస్తాయన్నారు. అటవీ భూములకు దొంగ పట్టాలు పుట్టించిన వారితో పాటు ఇందుకు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని అటవీ భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇసుక లారీల వల్ల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న యుద్ధప్రాతిపదికన ఇసుక లారీల కోసం సహజ సిద్ధమైన అడవిని నరికి చెక్ పోస్టు ఏర్పాటు చేసి లారీల దగ్గర డబ్బులు వసూళ్లు చేసిన ఫారెస్ట్ అధికారులపై అటవీ సెక్షన్ల క్రింద వారిని శిక్షించాలని సరోజ డిమాండ్ చేశారు. అనుమతులు ఉన్నాయంటూ స్థానిక అధికారులు మామూళ్ల మత్తులో అడవిని నాశనం చేశారని ఆరోపించారు. అడవిని కాపాడాల్సిన అటవీ రక్షణ అధికారులు అడవినే భక్షిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక ర్యాంపులకు అనుమతులున్నాయని చెప్పిన అధికారులు ఆ తరువాత జలపాతాలకు దారి అంటూ గేట్లు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆమె ఆరోపించారు.నరికిన చెట్లకు, నిర్మించిన రోడ్లకు సంబంధించిన అన్ని అనుమతులను ప్రజల ముందుంచాలని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర అటవీ ఉన్నతాధికారులను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించి అక్రమాలకు పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదని పూనెం సరోజ స్పష్టం చేశారు. గనిబోయిన గుంపులోని బడా బాబులకు ధారాదత్తం చేసిన అటవీ భూమిని నిరుపేద గిరిజనులకు పంచాలన్నారు. ఇసుక కాంట్రాక్టర్ల దగ్గర తీసుకున్న ముడుపుల వ్యవహారం బయటకు వస్తుందని అటవీశాఖ అధికారులు జలపాతాలకు దారి అని బోర్డు పెట్టి గేట్లను ఏర్పాటు చేసి..అక్రమాన్ని సక్రమం చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆమె అన్నారు.సమస్యను వెంటనే పరిష్కరించకపోతే వందలాదిగా గిరిజనులతో ఎఫ్‌డీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సరోజ హెచ్చరించారు. సమావేశంలో సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఎండి. షబానా, రెడ్డిబోయిన రేణుక, సౌజన్య డాకూరి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**భూపాలపల్లి జనవరి 5 ( డిడి 9 వార్త )**

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు.సోమవారం నాడు ఐడీఓసికార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 47 దరఖాస్తులు స్వీకరించి,వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రస్తుతం శాఖల వారిగా 350 ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటన్నింటినీ వచ్చే వారంలోపే పరిష్కరించాలని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నారని, అధికారులు బాధ్యతతో పని చేయాలని సూచించారు.

చాలా శాఖల్లో పెండింగ్ అధికంగా ఉందని, దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తున్నట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి వస్తున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అధికారులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటి కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో అలుపెరగని పోరాట సంఘం పిఆర్టీయు

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (మరిపెడ బంగ్లా)జనవరి 5:**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పి ఆర్ టి యు అలుపెరగని పోరాటం చేస్తుందని మండల శాఖ అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి అన్నారు.రమేష్ రెడ్డి అధ్యక్షతన విద్యా వనరుల కేంద్రంలో మధ్యాహ్న భోజన సమయంలో టి ఆర్ టి యు టి ఎస్ టీఎస్ 2026 మరిపెడ మండల టేబుల్ క్యాలెండర్ ను మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి గాదె అనితా దేవి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టియు రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పిఆర్టీయు మండల ప్రధాన కార్యదర్శి

లింగాల మహేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు గుగలోత్ అర్జున్,సంఘ బాధ్యులు దోమల లింగన్న, రాంమోహన్,దత్తప్రసాద్,యాకయ్య,కరుణాకర్,సరోజ, వెంకన్న, నర్సిరెడ్డి,లెనిన్, వెంకన్న,విజయ్ కుమార్,వెంకటయ్య,రవి,నామ,శ్రీను,భీమా,నర్సిరెడ్డి,నివేదిత,రాజకుమారి, మురళి, విశ్వనాథం, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ బిసి జనసేన షాద్ నగర్ పట్టణ అధ్యక్షురాలిగా కాటం భాగ్యలక్ష్మి గౌడ్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9 వార్త(డిసెంబర్05)...**

జాతీయ బిసి జనసేన షాద్ నగర్ పట్టణ అధ్యక్షురాలిగా కాటం భాగ్యలక్ష్మి గౌడ్ ను నియమిస్తున్నట్లు జాతీయ బీసీ జనసేన వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప వెల్లడించారు. జాతీయ బీసీ జనసేన సంక్షేమ సంఘం నూతనంగా ఏర్పాటు చేసిన సందర్భంగా సంఘం బలోపేతం కోసం పెద్ద ఎత్తున కమిటీలు ఏర్పాటు చేయబోతున్నట్లు చంద్రశేఖర అప్ప తెలిపారు. షాద్ నగర్ పట్టణ అధ్యక్షురాలుగా సేవలు గతంలో అందించిన కాటం భాగ్యలక్ష్మి గౌడ్, అదే పదవిలో మళ్లీ కొనసాగే విధంగా జనసేన నియామకం చేపట్టిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడేందుకు భాగ్యలక్ష్మి గౌడ్ కు పట్టణంలో సంఘం తరపున మరింత సహకారం అందజేస్తామని వారు వెల్లడించారు. ఈ సందర్భంగా కాటన్ భాగ్యలక్ష్మి గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.ఎంతో నమ్మకంతో సంఘం ప్రతినిధులు తనపై గురుదరమైన బాధ్యత పెట్టినందుకు దానికి న్యాయం చేకూర్చుతాను అని భాగ్యలక్ష్మి తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తనకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని ఆమె కోరారు. పట్టణ అధ్యక్షురాలుగా నియమించినందుకు సంఘానికి అదేవిధంగా మీడియా ప్రతినిధులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...



# సమస్యల పరిష్కారమే లక్ష్యం – ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ

**భూపాలపల్లి జనవరి 5 ( డిడి 9 వార్త )**

ప్రజల సమస్యల తక్షణ పరిష్కారమే తక్షణ లక్ష్యం కావాలని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నాడు జిల్లా ఎస్పీ ప్రజా దివాస్ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 15 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించు కోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రతి సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.



## షాద్ నగర్ లో ఒక్క 14వ వార్డులోనే 100 ఓట్ల గల్లంతు

- మున్సిపల్ కమిషనర్ కు బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు..

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99 వార్త(డిసెంబర్05)...**

షాద్ నగర్ లో ఒక్క 14వ వార్డులోనే 100 ఓట్ల గల్లంతు .ప్రశ్నిస్తున్నారు బీఆర్ఎస్ నాయకులు. ప్రశ్నించడమే కాదు పురపాలిక మాజీ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, మాజీ కౌన్సిలర్లు బచ్చలి నరసింహ, జిటి శ్రీనివాస్ ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ సునీతకు సోమవారం ఫిర్యాదు చేశారు.వారి ఫిర్యాదు ప్రకారం 14వ వార్డులో 2181,22127, 22127/1, 22193, 2295 ఇంటి నెంబర్లలో సుమారు 919 ఓట్లు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆంధ్ర జాబితాలో ఉన్న ఓటర్ల పేర్లను వారు ఇక్కడ లేకపోయినా చేర్చారని. విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని.దొంగ ఓట్లుగా గుర్తించిన ఓట్ల జాబితాను కమిషనర్ ముందు ఉంచారు. కమీషనర్ సునీత విచారణా ఈ వ్యవహారంపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకుంటామని,దొంగ ఓట్లను జాబితా నుంచి తొలగిస్తామని హామీ ఇచ్చారు.పురపాలిక అధికారులు నస్సందిచేందుకు ఒప్పందం జరుగుతున్న సమయంలో జరుగుతున్నాయి.గతంలో ఆర్డీవో అధికారికి ఇచ్చిన ఫిర్యాదు పత్రాన్ని కూడా మీడియాకు విడుదల చేశారు...



## చిత్తడి నేలలపై నివేదిక అందించాలి

**భూపాలపల్లి జనవరి 5 ( డిడి 9 వార్త )**

జిల్లాలో ఉన్న చిత్తడి నేలల (వెట్ ల్యాండ్స్ ) వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమగ్ర నివేదికను సమర్పించాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి తో కలిసి ఆయన జిల్లా వెట్ ల్యాండ్ (చిత్తడి నేలలు) కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తడి నేలల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర, చిత్తడి నేలల నోటిఫికేషన్ అవసరాన్ని వివరించారు.జిల్లాలో చిట్యాల మండలం లోని గోపాలపూర్ చెరువును పైలెట్ ప్రాజెక్టు గా తీసుకొనున్నట్లు తెలిపారు. ఈ చెరువు ద్వారా 4 గ్రామాలకు చెందిన 15 వందల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు క్షేత్ర స్థాయిలో పర్యటించి చిత్తడి నేలల స్థితిగతులు, విస్తీర్ణం, వినియోగం తదితర వివరాలను సేకరించి నివేదిక సమర్పించాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, భూపాలపల్లి డివిజన్ ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్, ఆర్డీఓ హరికృష్ణ, మత్స్య శాఖ అధికారి విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జనవరి 5 డిడి9 వార్త**

సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై క్లస్టర్ ఇన్చార్జిలు , ఎంఈఓ లు , డీఈవో , డిపిఓ సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించడమే సీఎం కప్ క్రీడా పోటీల ప్రధాన లక్ష్యమని తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలు ఐదు దశలుగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

గ్రామ పంచాయతీ స్థాయి పోటీలు ఈ నెల 17 నుండి 22 వరకు, మండల స్థాయి పోటీలు ఈ నెల 28 నుండి 31



వరకు, నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుండి 7 వరకు, జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 10 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నాలుగు దశల పోటీల్లో గెలుపొందిన విజేతలు రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనే అర్హత పొందుతారని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఫిబ్రవరి 19 నుండి 26 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు వివరించారు. గ్రామస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణ కోసం జిల్లాను 77 క్లస్టర్లుగా విభజించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణ స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పోటీలు సక్రమంగా నిర్వహించేందుకు ఎంఈఓలు, సీఆర్పీలు, పంచాయతీ సెక్రటరీలు పరస్పర సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకుని క్రీడలను విజయవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడలతో పాటు ఫుట్ బాల్ పోటీలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా స్థాయిలో వివిధ రకాలైన మొత్తం 21 క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో సీఎం కప్ క్రీడా పోటీలపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని, క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునేలా అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్రీడాకారులు తమ వివరాలను అధికారిక వెబ్సైట్ (satg.telangana.gov.in/cmcup) లేదా 'CM Cup' మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి ప్రభుత్వం సర్టిఫికెట్లు అందజేస్తుందని అన్నారు. పోటీల నిర్వహణకు అవసరమైన మైదానాలను సిద్ధం చేయాలని, ప్రతి గ్రామంలో కనీసం రెండు మైదానాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక మైదానాన్ని బాలుర పోటీలకు, మరో మైదానాన్ని బాలికల పోటీలకు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయికి, మండల స్థాయి నుంచి గెలుపొందిన వారు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి, అనంతరం రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు. సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థులు, యువకులతో పాటు అన్ని వయసుల క్రీడాకారులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని క్రీడాప్రియులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.

# నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎంపీటీసీ ల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి..

- మంత్రి పొంగులేటి, మరియు ఎమ్మెల్యే పాయం తో మర్యాదపూర్వక భేటీ...

**మణుగూరు. జనవరి 5 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం,కూనవరం గ్రామ మాజీ ఎంపీటీసీ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ఎంపీటీసీ ల ఫోరం ప్రధాన కార్యదర్శి గుడిపూడి.కోటేశ్వరరావు సోమవారం నాడు అసెంబ్లీ ప్రాంగణం, మరియు మినిస్టర్ ఛాంబర్ లో రాష్ట్ర రెవెన్యూ, మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి.శ్రీనివాసరెడ్డిని, మరియు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను కలిసి నూతన సంవత్సర, మరియు సంక్రాంతి శుభాకాంక్షలను తెలియచేశారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల కు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించిన ప్రజా ప్రతినిధు లందరికీ శుభాకాంక్షలు తెలియచేస్తూ.. రాబోయే మున్సిపాలిటీ మరియు మండల, జిల్లా పరిషత్ ఎన్నికలలో కూడా విజయం సాధించి ఇందిరమ్మ రాజ్యం కల సాకారం అవ్వాలని ఆయన ఆకాంక్షించారు.





# ఆహారభద్రత స్టాండింగ్ కమిటీ సమావేశంలో

## - అడిషనల్ కలెక్టర్ కె.చంద్రారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99వార్త(డిసెంబర్05)...**

స్థాయి ఆహారభద్రత స్టాండింగ్ కమిటీ సమావేశం లో ఆహారభద్రత కొరకు తీసుకోవాల్సిన చర్యలను సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించాలని ఎటువంటి ఫుడ్ పాయిజన్ కేసులుజరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగింది అలాగే నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ కల్తీ నిరకట్టే దిశగా చర్యలు ఉండాలని సూచించడం జరిగింది.వీటితోపాటు పాఠశాల విద్యార్థినిలకు నిత్యం హెల్త్ క్యాంప్స్ నిర్వహించాలని మరియు రైతులకు పెస్టిసైడ్ రహిత పంటలను పండించే విధంగాసంబంధిత అధికారులకు సూచించారు.అలాగే అంగన్వాడి కేంద్రాలకు సరఫరాచేస్తున్న ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండాలని సూచించారు. ఇట్టి సమావేశంలో,జిల్లా ఆహార భద్రతాధికారులు,డీఎంహెచ్ఓ,డిస్ట్రిక్ అగ్రికల్చర్ ఆఫీసర్,డిస్ట్రిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, సివిల్ సప్లై ఆఫీసర్,డీఎం,ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారులు పాల్గొన్నారు...



# మేడారం మహాజాతరకు రావాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

- సీఎం క్యాంపు కార్యాలయంలో జాతర క్యాలెండర్ ఆవిష్కరణ
- పాల్గొన్న మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి,ఎంపీలు బలరాం నాయక్, హనుమంతరావు
- పూజారుల సంఘం అధ్యక్షుడు జెగ్గారావు ఆధ్వర్యంలో ఆహ్వానం
- ఈ నెల 27 నుంచి 30 వరకు మేడారం మహాజాతర నిర్వహణ
- తప్పకుండా జాతరకు వస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి
- గద్దెల నిర్మాణ పనుల పురోగతిపై సీఎం ఆరా
- ప్రపంచ స్థాయిలో మేడారం కీర్తి విస్తరిస్తుందని సీఎం వ్యాఖ్య
- ఇతర రాష్ట్రాల సీఎంలకు ప్రత్యేక ఆహ్వానం



**ఏటూరునాగారం(క్రైమ్)జనవరి 05 (డీడీ9 వార్త ):**

మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి మంత్రులు సోమవారం అధికారికంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా సీఎం క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన మంత్రులు, జాతర క్యాలెండర్‌ను ఆవిష్కరించి ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ-అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, శిశు సంక్షేమ-పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, హనుమంతరావు పాల్గొన్నారు. అలాగే పూజారుల సంఘం అధ్యక్షుడు జెగ్గారావు, పూజారి కాక వెంకటేశ్వర్లు తదితరులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ నెల 27, 28, 29, 30 తేదీల్లో మేడారం అరణ్యంలో శ్రీ సమ్మక్క-సారలమ్మతో పాటు పగిడిద్దరాజు, గోవిందరాజు మహాజాతరను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు మంత్రులు ముఖ్యమంత్రికి వివరించారు. జాతరకు తప్పకుండా హాజరుకావాలని వారు ప్రత్యేకంగా కోరారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను తప్పకుండా మేడారం మహాజాతరకు వస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేడారంలో చేపడుతున్న గద్దెల నిర్మాణ పనుల పురోగతి గురించి సీఎం వివరాలు అడగగా, వాటి బాధ్యతలు నిర్వహిస్తున్న వరంగల్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జరుగుతున్న పనుల వివరాలను సీఎంకు వివరించారు. మేడారం మహాజాతర ప్రపంచంలోనే కీర్తి ప్రతిష్టలు సంపాదించేలా ఉండబోతోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సమ్మక్క-సారలమ్మ జాతర కీర్తి దశదిశల వ్యాప్తి చెందుతుందని, చరిత్రలో ఎప్పుడూ చూడని రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మహాజాతర ఏర్పాట్లు చేపట్టిందని ఆయన తెలిపారు

# క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

**భూపాలపల్లి జనవరి 5( డిడి 9 వార్త )**

సీఎం క్రీడా పోటీలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం క్రీడా కప్ పోటీల నిర్వహణపై ఎంపీడీఓలు, ఎంఈఓలు, పిజికల్ డైరెక్టర్లుతో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం క్రీడా పోటీలు గ్రామ స్థాయిలో ఈ నెల 17వ తేదీ 22వ తేదీ వరకు, మండల స్థాయిలో ఈ నెల 28 నుండి 31వ తేది వరకు,నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుండి 7వరకు, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10వ తేదీ నుండి 14వ తేది వరకు, రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 19 నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో జరిగే సీఎం కప్ క్రీడా పోటీలలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో బాల బాలికలకు, పురుషులు స్త్రీలకు ఖోఖో, కబడ్డీ వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలలో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా గ్రామస్థాయి వరకు ప్రజలకు సమాచారం చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈనెల 8, 9 తేదీలలో అన్ని మండలాల్లో టార్చ్‌రిలే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని ఎంపీడీవో లను, ఎంఈఓ లను, పిడీలను ఆదేశించారు. క్రీడా పోటీలలో విద్యార్థులు పాల్గొనేలా మండల విద్యా శాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా నమోదైన వారు మాత్రమే క్రీడా పోటీల్లో పాల్గొనడానికి అర్హులని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ విజయలక్ష్మి, యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి రఘు,జిల్లా విద్యాశాఖ అధికారిరాజేందర్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్,యువజన సర్వీసులు శాఖ సిబ్బంది శివ సాగర్, పాల్గొన్నారు.




# ఎన్‌టీపీసీ రామగుండంలో ఫిట్‌నెస్ రన్ నిర్వహణ

- ఆరోగ్య జీవనశైలిపై అవగాహన పెంపొందించిన 5 కిలోమీటర్ల ఫిట్‌నెస్ రన్



**పెద్దపల్లి బ్యూరో, జనవరి 05 (డిడి9 వార్త):**

ఎన్‌టీపీసీ రామగుండం (RSTPS) ఆపరేషన్ విభాగం ఆధ్వర్యంలో 04 జనవరి 2026న పీటీఎస్, ఎన్‌టీపీసీ రామగుండంలో ఫిట్‌నెస్ రన్‌ను విజయవంతంగా నిర్వహించారు. “ఫిట్ ఇంజినీర్లు - సురక్షిత ఆపరేషన్లు - బలమైన కుటుంబాలు” అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, టౌన్‌షిప్ నివాసితులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉద్యోగులు మరియు వారి కుటుంబాల్లో ఆరోగ్య జీవనశైలిపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉంది.

స్పందన క్లబ్ ప్రాంగణం నుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం తెలంగాణ) సి.కె. సమంత ఈ ఫిట్‌నెస్ రన్‌ను ప్రారంభించగా, ఈ సందర్భంగా డీఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత హాజరయ్యారు. దట్టమైన పొగమంచు పరిస్థితులు ఉన్నప్పటికీ, రామగుండం తెలంగాణ కుటుంబానికి చెందిన 300 మందికి పైగా సభ్యులు 5 కిలోమీటర్ల ఫిట్‌నెస్ రన్‌లో పాల్గొని ఆరోగ్యం పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు.

ఈ సందర్భంగా సి.కె. సమంత మాట్లాడుతూ... ఇటువంటి ఫిట్‌నెస్ కార్యక్రమాలను తరచూ నిర్వహించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జీఎం (ఓ అండ్ ఎం) ముకుల్ రాయ్, రామగుండం జీఎం (ఓ అండ్ ఎం) మనీష్ అగర్వాల్, సీఎంఓ డాక్టర్ ఐ.ఆర్. లహరి, ఆర్ అండ్ టి ప్లాంట్ సీనియర్ అధికారులు, సీనియర్ డీఎంఎస్ సభ్యులు, యూనియన్ మరియు ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు.

కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆపరేషన్ విభాగం హెచ్‌ఓడీ ఎం.కె. ఝా మాట్లాడుతూ... ఈ ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా, సురక్షితమైన మరియు సమర్థవంతమైన ఆపరేషన్లకు ఆరోగ్య అలవాట్లు ఎంతగానో అవసరమని ఆయన పేర్కొన్నారు. అలాగే హెచ్‌ఆర్ విభాగం, మెడికల్ సర్వీసెస్ బృందం, స్పందన క్లబ్ అందించిన సహకారాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఫిట్‌నెస్ రన్ అనంతరం బహుమతుల పంపిణీ కార్యక్రమంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# ఆధార్ ఆధారిత హాజరు పాటించాలి

**భూపాలపల్లి జనవరి 5 ( డిడి 9వార్త )**



జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా ఆధార్ ఆధారిత హాజరు విధానంను పాటించాలని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి అనంతరం అధికారులు, సిబ్బంది తో బయోమెట్రిక్ హాజరు నమోదుపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది కార్యాలయానికి హాజరైన వెంటనే ఉదయం ఒకసారి, విధి నిర్వహణ పూర్తయ్యాక సాయంత్రం వెళ్లేటప్పుడు రెండోసారి బయోమెట్రిక్ యంత్రంలో హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. గతంలో జారీ చేసిన ఆదేశాలను కొందరు సిబ్బంది బేఖాతరు చేస్తున్నట్లు గమనించామని, ఇకపై ఆధార్ ఆధారిత హాజరు నమోదు చేయని పక్షంలో సీసీఏ నిబంధనల ప్రకారం కఠిన క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.ఉద్యోగుల పనిదినాలు, హాజరు వివరాలు పూర్తిగా ఆధార్ ఆధారిత హాజరు డేటా ఆధారంగానే పరిగణనలోకితీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇకపై ఎలాంటి హాజరు విధానాలను ఆమోదించబోమని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ ఈ నిబంధనలను కచ్చితంగాపాటించేలాబాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సమయ పాలన, క్రమశిక్షణ, పనితీరు మెరుగుదల కోసం ఈ హాజరు విధానం అమలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఈడీఎం శ్రీకాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సమిష్టి కృషి చేయాలి

**సుజాతనగర్, జనవరి 5 (డి.డి.9 వార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలోని పాత అంజనాపురం గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాత అంజనాపురం సర్పంచ్‌గా ఎన్నికైన ఎట్టి నిర్మల, ఉప సర్పంచ్ స్వరూపరాణి, పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా నాగ సీతారాములు మాట్లాడుతూ.. పాత అంజనాపురం గ్రామానికి నూతన సర్పంచ్‌గా నిర్మలమ్మ ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నిర్మల విజయంలో గ్రామ ప్రజల సహకారం అభినందనీయమని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ అందేలా పనిచేయాలని తెలిపారు.

గ్రామపంచాయతీ పాలకవర్గం సమిష్టిగా పనిచేస్తే పాత అంజనాపురం గ్రామం ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని అన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో షాద్‌నగర్ విద్యార్థుల ఘనత

- **న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కోచ్ మాస్టర్ అహ్మద్ ఖాన్ కు ఘన సన్మానం.**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99 వార్త(డిసెంబర్05)...**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ సత్తా చాటారు. పటాన్‌చెరులోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో 'లక్ష్యం షాటోకాన్ కరాటే అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో అనిల్ యాదవ్ నిర్వహించిన 4వ నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్2026లో వీరు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఈ పోటీల్లో పాల్గొన్న న్యూ పవర్ కుంగ్ ఫు కోచ్ మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ) విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.విద్యార్థుల ప్రతిభతో అకాడమీ ప్రతిష్టను జాతీయ స్థాయిలో చాటిచెప్పారు. క్రీడాకారులను తీర్చిదిద్దడంలో అహ్మద్ ఖాన్ చూపుతున్న కృషిని అభినందిస్తూ,నిర్వాహకులు ఆయన్ని ఘనంగా సన్మానించారు. అమర్ సింగ్ మాస్టర్, కేశవులు మాస్టర్ చేతుల మీదుగా ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలరాజు మాస్టర్, శివ కృష్ణ మాస్టర్లతో పాటు పలువురు క్రీడాకారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించారు...





# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

- **రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 05 (డిడి9 వార్త):**

రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రంగంపల్లి లోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్‌లో "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత, సేఫ్టీ చర్యలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ట్రిపుల్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని వివరించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, ప్రాణనష్టంపై స్పష్టంగా తెలియజేశారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ... చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకొని, వాటిని కుటుంబ సభ్యులకు కూడా తెలియజేసి రోడ్డు భద్రతకు తోడ్పడాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టం తగ్గాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, సురక్షిత డ్రైవింగ్ అలవాట్లతోనే ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగుస్తుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ అనిల్, ఎస్ఐ రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటరు జాబితాపై

# అభ్యంతరాలు లిఖితపూర్వకంగా సమర్పించాలి

- **జనవరి 10న తుది ఓటరు జాబితా విడుదల – అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 05 (డిడి9 వార్త):**

రామగుండం: ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించిన అభ్యంతరాలు ఏవైనా ఉంటే లిఖితపూర్వకంగా సమర్పించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసి) జె. అరుణశ్రీ కోరారు.

సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, 01102025 నాటికి ఓటరుగా నమోదు అయిన వారిని ఎపిక్ ఐడీలో ఉన్న చిరునామా ఆధారంగా ఆయా డివిజన్‌ల ఓటరు జాబితాలో చేర్చినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ https://tsec.gov.in/voterportal.do లో ముసాయిదా ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ వరకు స్వీకరించిన అభ్యంతరాలను పరిష్కరించి, 10వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. ఒక్కో పోలింగ్ బూత్‌కు 800 ఓట్లు ప్రాతిపదికగా, ఇంటి నుండి 2 కిలోమీటర్ల పరిధిలో ఉండేలా పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. మరణించిన ఓటర్లు, రెండు చోట్ల నమోదు అయిన ఓటర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను లిఖితపూర్వకంగా అందజేస్తే సవరణ నిమిత్తం ఎంఆర్వో కార్యాలయం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, ఆర్వో ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.





# రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్

- **5 డివిజన్లలో విస్తృత పరిశుభ్రత కార్యక్రమం పర్యవేక్షించిన అదనపు కలెక్టర్, కమిషనర్**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 05 (డిడి9 వార్త):**

రామగుండం: రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం 9, 32, 33, 34, 35 డివిజన్లలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మరియు నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ పర్యవేక్షించారు.

డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, సంపత్ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. పరిశుభ్రత కార్యక్రమంలో జవాన్లు, మెప్మా సిబ్బంది పాల్గొని విస్తృతంగా శుభ్రపరిచే పనులు చేపట్టారు.

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లను నిరంతరం కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

# గ్రామ పంచాయతీ చేతి పంపు స్థలాన్ని ఆక్రమించిన ఆక్రమణ తొలగింపు

- **బీఆర్ఎస్ వార్డు సభ్యుని ఫిర్యాదుతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి**

**భద్రాచలం, జనవరి 5 డిడి9 వార్త**

భద్రాచలం పట్టణంలోని 7వ వార్డు సుభాష్ నగర్ కాలనీలో భద్రాచలం గ్రామ పంచాయతీకి సంబంధించిన చేతిపంపు స్థలాన్ని ఓ ఇంటి యజమాని ఆక్రమించడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక 7వ వార్డు మెంబర్ కావూరి గోపి భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్, ఈవోకి తెలియజేయడం జరిగింది.. ఇట్టి సమస్యకు స్పందించిన సర్పంచ్ పూనెం కృష్ణ గారు గ్రామపంచాయతీ సిబ్బందిని పంపించి ఆక్రమించిన చేతి పంపు స్థలానికి సంబంధించిన గోడను కూల్చి వేయడం జరిగింది





# ప్రజా సమస్యలపై దృష్టి సారించిన సర్పంచ్..

- **దీర్ఘకాలంగా మంచినీటి సమస్యతో బాధపడుతున్న గ్రామస్తులు.**
- **తక్షణ మరమ్మత్తులు చేపించిన సర్పంచ్.**

**జనవరి 05 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం వి ఆర్ .కె. పురం గ్రామపంచాయతీ పరిధిలో గల ఎస్సీ కాలనీలో గత కొంతకాలంగా వాటర్ ట్యాంక్ క్రింది భాగంలో పైప్ లైన్ పగిలిపోవడంతో వాటర్ ట్యాంక్ పైకి నీళ్లు ఎక్కకపోవడంతో ఆ ప్రాంతంలో మంచినీటి సమస్య ఏర్పడింది. అక్కడి ప్రజలు సర్పంచ్ డి. రమ్య దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన సర్పంచ్ సంబంధిత మిషన్ భగీరథ j.E శ్రీనివాస్ తో మాట్లాడి ఎస్సీ కాలనీలోని వాటర్ ట్యాంక్ దగ్గర ప్రధాన సమస్య ఏమిటి అనేది తెలుసుకొని, స్థానికుల సమాచారం మేరకు వాటర్ ట్యాంక్ కింద భాగంలో పగిలిపోయిన పైప్ లైన్ కు మరమ్మత్తులు చేపించడం జరిగినది. తమ సమస్యను తెలుసుకొని తక్షణమే సర్పంచ్ మరమ్మత్తులు చేపించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేందర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

- ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గ వీటి సరళ



**భద్రాచలం, జనవరి 5 డిడి9 వార్త**

మనువాదం అంటే మహిళలను అణిచివేయటమేనని మహిళలకు ఏ విధమైన స్వేచ్ఛ హక్కులు లేకుండా కాలరాయటమే మన ధర్మం యొక్క నిజమైన రూపం అని అటువంటి మనువాదానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర నాయకురాలు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ బిల్లింగ్ ఆవరణలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మనువాదం మహిళల హక్కు అనే అంశంపై నిర్వహించిన సెమినార్ లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం స్త్రీకి హక్కులను కల్పించిందని అదేవిధంగా శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిన నేపథ్యంలో మహిళలను ఇంకా అనచాలని చూడటం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికీ సామాజిక మాధ్యమాలలో కొందరు పని కట్టుకొని మరి స్త్రీల వస్త్రధారణ పై అనేక రకాల విమర్శలు చేయడం సరైనది కాదని వారికి మేధావులను చెప్పుకుంటే కొంతమంది నాయకులు సైతం వత్తాసు పలకటం సబబు కాదని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళలపై మహిళల వస్త్రధారణ పై అనేక రకాలుగా దాడులను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రారంభించారని అవి ఈరోజు తారాస్థాయికి చేరాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. స్త్రీలను ఒక వ్యాపార వస్తువులుగా చూడడమే కాకుండా స్త్రీకి నటనపై ఉన్న ఆసక్తిని బలహీనతగా మలిచి స్త్రీని సమాజం దృష్టిలో ఒక తప్పుడు వ్యక్తిగా చూపించే ప్రయత్నం జరుగుతున్నాయని సరళ ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీలపై జరుగుతున్న ఈ దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు.

# వెనుజలపై దాడి నిరసిస్తూ సిపిఎం ఆందోళన

**భద్రాచలం. జనవరి 5 డిడి9 వార్త**



ఐక్యరాజ్యసమితి నిబంధనలను ఉల్లంఘించి వెనిజులపై ఏకపక్షంగా దాడి చేసి ఆ దేశ అధ్యక్షున్ని బందీగా చేసిన అమెరికా దురాక్రమరణ పై భారత్ స్పందించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వెనిజులా పై జరుగుతున్న దాడికి నిరసనగా ప్లేక్కార్డులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిక్షేపాలపై కన్నేసిన ట్రంపు మారక ద్రవ్యాల పేరుతో వెనుజులపై ఏకపక్షంగా దాడులు చేశారని ఆరోపించారు. ఐక్యరాజ్యసమితిలో సభ్యులుగా ఉన్న వెనుజులాపై అమెరికా దాడి చేస్తే ఐక్యరాజ్యసమితి ఇప్పటివరకు స్పందించకపోవడం దారుణమని అన్నారు. గతంలో కూడా సామ్రాజ్యవాద పోకడతో అనేక చిన్న దేశాలపై అమెరికా దాడులకు తెగబడిందని అన్నారు. లాటిన్ అమెరికా దేశమైన వెనుజులపై ట్రంపు ఏకపక్షంగా దాడులు చేస్తుంటే భారత్ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని మచ్చ అభిప్రాయపడ్డారు. వెనుజులా లాంటి దేశాలపై బాంబులతో దాడి చేస్తున్న ట్రంపు భారత్ కూడా మాటల దాడి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు చౌక్కా మాధవరావు ఎస్ అజయ్ కుమార్ జ్యోతి జీవనజ్యోతి చెట్ల శ్రీనివాసరావు ఎస్డి ఫిరోజ్, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, కుంజా శ్రీను,వార్డు మెంబెర్ ఇర్ప అనసూయ తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తలు మీ పవర్ మర్చిపోవద్దు : పుట్ట మధూకర్

- మంథని ఎమ్మెల్యే పనితీరుపై మాజీ ఎమ్మెల్యే విమర్శలు
- కార్మికుల సొమ్మును ఫుట్‌బాల్ ఆటకు వెచ్చించిన సీఎం రేవంత్‌రెడ్డిపై ఆక్షేపణ



**మంథని, జనవరి 05 (డిడి9 వార్త):**

ఏ పార్టీకైనా కార్యకర్తలే సుప్రీం అని, కార్యకర్తలు తమ శక్తిని మర్చిపోవద్దని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం రామగిరి మండలం సెంటనరీ కాలనీ సాయిరాం గార్డెన్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్కడికి వెళ్లినా కోవర్టుల వల్ల కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారని, అయితే అసలు చర్యలు తీసుకునే శక్తి కార్యకర్తలకే ఉందన్నారు. ఎవరిని సస్పెండ్ చేయాలన్నా కార్యకర్తలే నిర్ణయించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్యకర్తలు తమ పవర్‌ను మర్చిపోతున్నారని, నికాస్సైన కార్యకర్త ఉంటేనే నాయకుడు, పార్టీ, నాయకత్వం నిలబడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రశ్నించే తత్వం ఉంటే కోవర్టు అనే మాటే ఉండదన్నారు. కాంగ్రెస్ నాయకులు పనిచేయకుండా విమర్శలకే పరిమితమవుతున్నారని, కానీ వారిని నిలదీస్తే వెనకడుగు వేస్తారన్నారు. మనం నిలదీస్తామనే భయం లేకనే మనపై దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయి రెండేళ్లు అయినా రామగిరి మండలంలో తట్టెడు మట్టిపోని పరిస్థితి ఉందని, దీనిపై ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా నాలుగేళ్లు పనిచేస్తే దుద్దిళ్ల కుటుంబం 40 ఏళ్లుగా అధికారంలో ఉందని, అయినా అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించేవారు ఇప్పుడు కనబడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ మనుగడ కోసం తమ రక్తాన్ని ధారపోసిన కార్మికుల సొమ్మును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫుట్ బాల్ ఆట కోసం కోట్లు వెచ్చించారని తీవ్రంగా విమర్శించారు. ఈ ప్రాంతానికి, ఇక్కడి కార్మికుల సంక్షేమానికి పాలకులు ఏం చేశారని ప్రశ్నించారు. మాసారు 283 ఇండ్లకు పైసలు ఇప్పిస్తామని గల్లాలు ఎగిరేసిన లద్నాపూర్ నాయకులు ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లకు పైసలు ఇప్పించారో చెప్పాలన్నారు. వారం రోజుల్లో ప్యాకేజీ ఇప్పిస్తానని మంథని ఎమ్మెల్యే చెప్పిన మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని వాపోయారు. అమాయకత్వంతో ఉంటే వాళ్లు రాజ్యాలు ఏలుతుంటారని, మనం బానిసలుగానే మిగులుతామని అన్నారు. మహాదేవ్‌పూర్‌లో సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయిన రెబల్ అభ్యర్థిని మంథని ఎమ్మెల్యే పరామర్శించారని, గెలిచిన నాయకుడిని మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పటివరకు రామగిరి మండలంలో పార్టీని క్రమశిక్షణతో నడిపిస్తున్నామని, రాబోయే రోజుల్లో కూడా కలిసికట్టుగా సమిష్టిగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

**మహాదేవపూర్ జనవరి 5 ( డిడి 9 వార్త )**

ఆర్థిక ఇబ్బందులతో అర్ధాన్తరం గంగా తనువు చాలించిన ఘటన మండలం లోని బొమ్మ పూర్ లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొమ్మపూర్ గ్రామానికి చెందిన వేమునురి రోహిత్ 29 ఆర్థిక ఇబ్బందులతో జీవితం మీద విరక్తి చెంది ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడినట్టు ఎస్సై శశాంక్ తెలిపాడు మృతుని తల్లి వేమునూరు సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.



# గుంటూరు వేదికపై రొంపికుంట కవికి ఘన సత్కారం

**మంథని, జనవరి 05 (డిడి9 వార్త):**

కమాన్ పూర్ మండలం రొంపికుంట కవికి ఆంధ్రలో అరుదైన గౌరవం దక్కింది.రొంపిగుంట గ్రామానికి చెందిన గుంటూరులో ఆంధ్ర సారస్వ త పరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర మేవ జయతే కార్యక్రమంలో శ్రీ జాషువా మరియు కరుణశ్రీ వేదికపై 'తెలుగుతల్లికి సహస్ర కవితా నీరాజనం కవి సమ్మేళనంలో 'నాన్నంటే' అనే కవితా గానం చేయడం జరిగిందని కవి మల్లయ్య మహర్షి తెలిపారు.మూడో ప్రపంచ తెలుగు మహాసభలు 2026 జనవరి 4, వ తేదీ ఆదివారం శ్రీ సత్యసాయి స్పిరిచువల్ ప్రాంగణం ఏటు కూరి హైవే సమీపంలోని గుంటూరులో జరిగిన ఈ మహాసభలలో కమా న్ పూర్ మండల రొంపికుంట గ్రామానికి చెందిన కూచన మల్లయ్య మహర్షి కవిసమ్మేళ నంలో పాల్గొన్నందున కార్యక్రమ నిర్వా హకులు శాలువకప్పి , ఆంధ్ర మేవా జయతే మెడల్ మెడలో వేసి ప్రసంశ పత్రం యిచ్చిఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఈ మహాసభలకు వివిధ రాష్ట్రాల నుండి సుమారు 1000 మంది కవులు, కవయిత్రులు పాల్గొన్నట్టు తెలిసింది.

# ఏదైనా సమస్యలు ఉన్నచో దృష్టికి తీసుకురండి

**మంథని, జనవరి 05 (డిడి9 వార్త):**

ఏదైనా గ్రామంలో సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలి అని పేరా పల్లి గ్రామ సర్పంచ్ బొంగుని సదయ్య కోరారు. సోమవారం పేరపల్లి గ్రామపంచాయతి కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ బొంగోని. సదయ్య ఆధ్వర్యంలో అంగన్వాడి, హెల్త్ సబ్ సెంటర్, ప్రైమరీ స్కూల్ లను తనిఖీ చేసి వివిధ సమస్యలు గుర్తించి,తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిశ్రీ మరియు ఉప సర్పంచ్ ఎరుకల. పల్లవి, వార్డ్ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం, ఏఎన్ఎం, ఆశ వర్కర్, వివోఏ, సిఏ, మహిళా సంఘాల సభ్యులు,పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు





## ఆపదలో ఉన్న యువకుడ్ని ఆదుకుందాం

**మంథని, జనవరి 05 (డిడి9 వార్త):**

ఆపదలో ఉన్న యువకుడ్ని ఆదుకునే బాధ్యత మనందరిపై ఉందని హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్‌కోరారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీకి చెందిన కొంతం చందు కు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. చందు విషమ పరిస్థితిలో ఉండడంతో హైదరాబాదు లో నీ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన సంతుకు తండ్రి లేకపోవడంతో తల్లి అనిత తమ మోతాదుకు నుంచి పది లక్షల రూపాయల వరకు ఖర్చవుతుందని డాక్టర్లు పేర్కొన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో తల్లి తమ కుమారుడ్ని ఎలాగైనా రక్షించుకోవాలని దాతలను వేడుకుంటుంది. తమ వంతుగా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. నారగోని సతీష్ 9985225656 . నారగోని పద్మ 9985983916, మల్యాల విజయ్ 9866394575 లకు గూగుల్ పే కానీ ఫోన్ పే కానీ చేయాలని సతీష్ పేర్కొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబానికి అండగా నిలిచిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు

- **మానవతా దృక్పథంతో చికిత్సకు రూపాయలు మూడు లక్షలు ఎల్ఓసి మంజూరీ చేయించిన పాయంగారు**
- **కరకగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

**కరక గూడెం జనవరి 6, డి డి 9 వార్త:**

భద్రాద్రి జిల్లా కరకగూడెం మండలం అనంతారం గ్రామ పంచాయతీ పరిధిలోగల కొత్తూరు గ్రామానికి చెందిన ఇర్పా గీత w/o పుల్లయ్య గారు తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారి పరిస్థితిని గమనించి మన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు వారి చికిత్స నిమిత్తం 3 లక్షల రూపాయలు ఎల్ఓసి మంజూరు చేయించారు. సమాచారం అందిన వెంటనే మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మన ఎమ్మెల్యే పాయం గారికి మండల కాంగ్రెస్ పార్టీ తరపున మరియు బాధిత కుటుంబం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంతారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పూజారి వెంకన్న గారు మరియు పార్టీ కార్యకర్తలు, పద్మాపురం సర్పంచ్ తోలెం రమేష్ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడిగే సమ్మయ్య గారు, గొగ్గలి నరసింహారావు గారు మరియు పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు



# అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలి: ఐటీడీఏ పీవో బి. రాహుల్

- **గిరిజన దర్బార్‌లో 52 వినతి పత్రాల స్వీకరణ**
- **క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశం**



**భద్రాచలం, జనవరి 5 ( డిడి9 వార్త )**

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలోని అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ఐటీడీఏ ద్వారా ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత యూనిట్ అధికారులకు ఆదేశించారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీల లో పోడు భూముల పట్టాలు ఇప్పించుట కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పంట పొలాలలో సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, కొత్తగా ఏర్పాటు చేసే మత్స్ యకార సొసైటీల సమస్యలు పరిష్కరిష్కారంకు దరఖాస్తులు వచ్చాయన్నారు. అలాగే వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, మరియు జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు.

గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్,ఏపీఓపవర్ వేణు, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, డి టి ఆర్ ఓ ఎఫ్ ర్ లక్ష్మీనారాయణ, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి గన్యా, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, హౌసింగ్ ఏఈ హేమంత్, వివిధ విభాగాలకు చెందిన విజయలక్ష్మి, భార్గవి, జోగారావు, మోహన్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, లింగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తితో గిరిజన మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

- **చిన్న తరహా పరిశ్రమల స్థాపనే లక్ష్యం కావాలి -- ఐటీడీప పీవో బి. రాహుల్ పిలుపు**
- **గ్రూపు మహిళలకు రూ. 1 లక్ష విలువైన సామాగ్రి పంపిణీ**



**భద్రాచలం, జనవరి 5 డిడి9 వార్త**

ఆదివాసి గిరిజన మహిళలు కష్టపడి స్వశక్తితో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని తాము జీవించడమే కాక పదిమంది గిరిజన మహిళలకి జీవనోపాధి కల్పించి అందరూ ఐకమత్యంగా ఉండి పరిశ్రమలను ఆర్థికంగా అభివృద్ధి బాటలో నడుపుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మహిళలకు సూచించారు. సోమవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలో చర్ల మండలంలోని సున్నం గుంపు గ్రామానికి చెందిన శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లేయబిలిటీ గ్రూప్ ఆదివాసి గిరిజన మహిళలకు లక్ష రూపాయల విలువగల ఇప్పపువ్వుతో వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసుకునే సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన మహిళలు సొంతంగా చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని ఇప్పపువ్వు ద్వారా వివిధ రకాల ఆహార పదార్థాలు ఇప్పపువ్వు లడ్డు, ఇప్ప పువ్వు బర్ఫీ, ఇప్పనూనె మరియు న్యూట్రిషన్ కి సంబంధించిన ఆహార పదార్థాలే కాక ఇప్ప పువ్వుతో టీ పొడి, ఇతర రకాల పచ్చళ్ళు తయారుచేసి అమ్ముకొని జీవనం సాగించడం అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ చిన్న తరహా పరిశ్రమలను ఇంతటితో ఆపకుండా ఇప్ప పువ్వుకు సంబంధించి కొత్త రకమైన పదార్థాలు తయారుచేసి అమ్మకాలు జరుపుకుంటే చిన్న తరహా పరిశ్రమలు ఇంకా లాభాల బాటలో నడుస్తాయని ఆయన అన్నారు. మహిళలు సూచి శుభ్రత పాటించి ఇప్పపువ్వుతో ఈ పదార్థాలు నాణ్యతగా తయారుచేసి సరసమైన ధరలకు అమ్మడం వలన కొద్దికాలంలోనే ఈ గ్రూపు మహిళల చిన్న తరహా పరిశ్రమ మంచి ప్రాచుర్యంలోకి వచ్చిందని, వీరు తయారు చేసిన ఈ పదార్థాలు ఢిల్లీ వరకు వెళ్లి అమ్మకాలు జరుపుకున్నారని అన్నారు. ఇప్ప పువ్వు సేకరణ మరియు ఇతర ఆహార పదార్థాలు తయారు చేయడానికి ఐటీడీఏ ద్వారా ఆ గ్రూప్ మహిళలకు సామాగ్రి అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

# గిరిజన గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- **5వ తరగతిలో అడ్మిషన్లు.. 6 నుండి 9 వరకు ఖాళీ సీట్ల భర్తీ**
- **దరఖాస్తుకు జనవరి 21 వరకు గడువు.. ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష**

**భద్రాచలం, జనవరి 5 ( డిడి9 వార్త )**

భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో 202627 విద్యా సంవత్సరానికిగాను 5వ తరగతిలో ప్రవేశాలకు, 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కుమారి ఎస్.హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ గత నెల 11వ తేదీనే ప్రారంభమైందని జనవరి 21 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష రుసుము రూ.100 ఆన్లైన్లో చెల్లించి దరఖాస్తు చేయాలని సూచించారు. ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్షలు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు TG సెట్. సి.జి.జి.జిఓవి.ఇన్ పరిశీలించాలని ప్రిన్సిపాల్ హేమలత కోరారు.



# నియోజకవర్గ అభివృద్ధి పనులపై సీఎం కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే పాయం..

- **సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**

**మణుగూరు. జనవరి 5 (డి డి 9వార్త)**

పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సోమవారం నాడు పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలసి నియోజకవర్గానికి సంబంధించిన కీలక సమస్యలు, అభివృద్ధి అవసరాలపై విస్తృతంగా విన్నవించారు. పులుసుబంత ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలని, అలాగే భూపతిరావుపేట, చింతల బయ్యారం,



అన్నారం ప్రాంతాల్లో గోదావరి ఆధారిత ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారికి వినతిపత్రం సమర్పించారు. అదే విధంగా కిన్నెరసాని నదిపై ఎత్తిపోతల పథకాలు, జిల్లేరు వాగు, మల్లన్న వాగు, 7 మేకల వాగులపై సాగునీటి పథకాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా టేకులపల్లి మండలంలో ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టును విభజించి, గుండాల మరియు ఆళ్లపల్లి మండలాలను కలిపి కొత్త ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా టేకులపల్లి పీఎస్ సర్కిల్ పరిధిలో ఉన్న ఆళ్లపల్లి మండలాన్ని గుండాల సర్కిల్‌లో కలపాలని విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గంలో ఫారెస్ట్ అనుమతులు లేక నిలిచిపోయిన అభివృద్ధి పనులకు తక్షణమే అటవీ శాఖ అనుమతులు మంజూరు చేయాలని, అలాగే భవిష్యత్ అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతులు సులభంగా ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిని కోరారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా కరకగూడెం, ఆళ్లపల్లి మండలాల్లో కొత్త ప్రభుత్వ జూనియర్ కాలేజీలు మంజూరు చేయాలని, ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం కోసం సారాపాక, మొండికుంట, రామానుజవరం ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా గత అనేక సంవత్సరాలుగా అటవీ ప్రాంతాల్లో సాగు చేసుకుంటున్న గిరిజన మరియు రైతులకు పోడుపట్టాలు మంజూరు చేయాలని, వారి జీవనోపాధి భద్రతకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కి వివరించారు. పినపాక నియోజకవర్గంలో ఉన్న పలు కీలక సమస్యలు, అభివృద్ధి అవసరాలను సమగ్రంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.

# నారాయణపురం పంచాయితి SC కాలనీ లో హ్యాండ్ పంప్ మరమ్మత్తులు...

**అశ్వరావుపేట :(డిడి 9 వార్త)**

నారాయణపురం కాలనీలో గత కొద్ది కాలముగా హ్యాండ్ పంపులు పనిచేయడం లేదు,అక్కడ ఉన్న జనాలు ఉదయం పనులుకు వెళ్లి సాయంత్రం చీకట్లో వచ్చే ఆడవాళ్లు ఎక్కవుగా ఉన్నారు. వారికి దగ్గరలో బోరు ఉన్న ఉపయోగం లేకపోవడంతో విసుగు చెంది గ్రామంలో ఎవరికీ చెప్పిన ఉపయోగం లేకపోవడంతో,ఎలక్షన్ టైమ్ లో ఆంధ్రయ్య గారితో చెప్పడంతో నీళ్లకోసం వాళ్ళ పడుతున్నా కష్టాలను చూసి మన అందరివాడు మనవాడు మడకం ఆంధ్రయ్య గారు ఆరోజు ఎన్నికల సమయంలో వారికి హామీ ఇవ్వడం జరిగింది. గెలిచినా తర్వాత వాళ్ళ సమస్యను మర్చిపోకుండా తానే స్వయంగా అధికారులతో వెళ్లి బోరు పనులును దగ్గర వుండి పని చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల చిన్ని గారు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



# మానవ సంబంధాలను ఛిద్రం చేస్తున్న డబ్బు...

- **డబ్బుపై పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**

**బోనకల్,జవనరి05,(డీడీ9 వార్త):**

కుక్క తోకను ఊపాలా? తోక కుక్కను ఊపాలా? అన్నట్లుగా డబ్బు మనిషిని అయోమయ పరిస్థితిలోకి నెట్టేస్తుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం రాత్రి చొప్పకట్లపాలెం గ్రామంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నాడునేడురేపు అనే అంశంపై చివరి భాగం స్టడీ సర్కిల్ నిర్వహించారు. కన్వీనర్ బోయినపల్లి పున్నయ్య అధ్యక్షత వహించారు. డబ్బు మనిషిని అనేక ఇక్కట్లకు గురి చేస్తోందని తెలిపారు. మనిషి మనసును, మానవ సంబంధాలను ఛిద్రం చేస్తోందని వాపోయారు. వస్తు మార్పిడి కోసం మనిషి సృష్టించిన డబ్బు మనిషిపై ఆధిపత్యం చలాయిస్తోందన్నారు. ఇది ఎంత మాత్రం ఉపేక్షించకూడని అంశంగా పేర్కొన్నారు. కుక్క తోకను ఊపడమే సహజమైనట్లుగా డబ్బు మనిషికి సేవ చేయాలి తప్ప పెత్తనం చేయకూడదన్నారు. లాభం అనేది మనిషి



లోని మానవత్వాన్ని మరుగుపరుస్తోందన్నారు. 300 శాతం లాభం వస్తే పెట్టుబడి యజమానినే హత్య చేస్తోందని ఓ తత్త్వవేత్త చెప్పిన అంశం నేటి సమాజంలో అనేక అంశాల్లో నిజమని నిరూపితం అవుతోందని చెప్పారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం వంటి కీలకమైన రంగాలతో పాటు ఏవి ఉత్పత్తి చేయాలనేది ప్రభుత్వం చేతిలో ఉంటే మాత్రమే డబ్బుతో ఏర్పడే జబ్బులు రూపుమాపేందుకు అవకాశం ఉంటుందన్నారు. సామ్యవాద వ్యవస్థ ఏర్పాటు అయ్యే లోగా ప్రతి వ్యక్తి మనీ మేనేజ్మెంట్ చేసుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి అంజయ్య, కొండేటి అప్పారావు, రచ్చా మధు, కొండేటి ప్రవీణ్, చలమల అజెయ్ కుమార్, చలమల హరికిషన్ రావు, బోయినపల్లి లక్ష్మి, వాణి, దివ్య, పొట్లపల్లి సహస్ర, రచ్చ శివ, ఉన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# చెస్‌లో ముత్తారం వాసి ఆనుము నవనీత్ ఘన విజయం

- **జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించిన యువ క్రీడాకారుడు**

**మంథని, జనవరి 05 (డిడి9 వార్త):**

చెస్ క్రీడలో ముత్తారం గ్రామానికి చెందిన ఆనుము నవనీత్ విశేష ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించి ఘన విజయం అందుకున్నారు. ఎం.జె.పి రామగుండం కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న నవనీత్ ఇటీవల నిర్వహించిన చెస్ పోటీల్లో అనేక మంది పోటీదారులను వెనక్కునెట్టి ఈ విజయాన్ని సాధించడం విశేషం. చిన్న వయసులోనే చెస్‌పై ఆసక్తి పెంచుకున్న నవనీత్ క్రమశిక్షణతో కూడిన సాధన, కోచ్‌ల మార్గనిర్దేశంతో ఈ స్థాయికి చేరుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విజయంతో ముత్తారం గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన నవనీత్‌ను ఎం.జె.పి రామగుండం కళాశాల ప్రిన్సిపాల్ శిరీష, కోచ్ రాంప్రసాద్, గ్రామస్తులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ మరిన్ని విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు.




# ఘనంగా అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్ 53 వ జయంతి వేడుకలు

- **భద్రాచలంలో అన్నదానం నిర్వహించిన మిత్రులు**

**భద్రాచలం, జనవరి 5 (డిడి9 వార్త)**

భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాల సహజ సౌందర్యాన్ని తన కెమెరాలో బంధించి, ప్రపంచానికి పరిచయం చేసిన అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్ గారి 53వ జయంతి సందర్భంగా ఆయన మిత్రులు భద్రాచలంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ లో అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో కొనసాగుతున్న “వీల్స్ ఆన్ ఫ్రీ మీల్స్” సేవా కార్యక్రమంలో భాగంగా ఈ అన్నదానం కార్యక్రమాన్ని వీరి సహాయ సహకారాలతో ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా వందలాది నిరుపేదలు, ప్రయాణికులు భోజనం స్వీకరించి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మిత్రులు జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రంజిత్ నాయక్ భూక్యా, కొప్పుల మురళి మాట్లాడుతూ తమ మిత్రుడు క్లాసిక్ షరీఫ్ అకాలమృతి చెందడం తమకు తీరని లోటుగా మారిందని, ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. షరీఫ్ జీవితం కళకే కాదు, మానవ సేవకూ అంకితమైందని గుర్తు చేస్తూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవలో ముందుండేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షుడు కమల రాజశేఖర్, కార్యదర్శి సిద్ధారెడ్డి, క్లబ్ సభ్యులు భీమవరపు వెంకట్ రెడ్డి, బాలానర్స రెడ్డి, డా. కృష్ణ ప్రసాద్, జిందా, మమతా, సంతోష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అయ్యవారిపేట ప్రీమియర్ లీగ్‌లో వెంకటాపురం జట్టు ఘన విజయం

**వాజేడు, జనవరి 5 (డిడి9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం గ్రామంలో నిర్వహించిన అయ్యవారిపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా సాగింది. టోర్నమెంట్‌లో జరిగిన మ్యాచ్‌లో వెంకటాపురం, అయ్యవారిపేట జట్లు హోరాహోరీగా తలపడగా, చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో వెంకటాపురం జట్టు ఘన విజయం సాధించింది.

మ్యాచ్ అనంతరం జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో పేరూరు ఎస్.ఐ కృష్ణప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడలపై ఆసక్తి చూపడం అభినందనీయమని, ఇలాంటి టోర్నమెంట్‌లు యువతను సరైన దారిలో నడిపిస్తాయని అన్నారు.

# పాడైన పైప్‌లైన్లు – పట్టించుకోని అధికారులు

- రెడ్డిగూడెంలో తాగునీటి సమస్య
- మిషన్ భగీరథ నీరు లేక అల్లాడుతున్న ప్రజలు



**ఏటూరునాగారం, (క్రైం),జనవరి 5,(డిడి9 వార్త)**

ఏటూరునాగారం మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో మిషన్ భగీరథ ట్యాంకు నుంచి తాగునీరు సరఫరా కాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా రోజులుగా తాగునీరు రాకపోవడంతో రోజువారీ అవసరాలకే ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. మిషన్ భగీరథ ట్యాంకు నుంచి గ్రామానికి నీరు సరఫరా చేసే పైప్‌లైన్లు పలు చోట్ల పగిలిపోగా, వాటిని తాత్కాలికంగా మరమ్మత్తు చేసి వదిలేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పైప్‌లైన్‌ను పూర్తిస్థాయిలో బాగుచేయకపోవడంతో నీరు ట్యాంకు నుంచి గ్రామానికి చేరడం లేదని తెలిపారు. అంతేకాకుండా భగీరథ ట్యాంకును కూడా సంబంధిత అధికారులు పరిశీలించకపోవడంతో పరిస్థితి దిక్కుదివాన లేకుండా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు గానీ, అధికార యంత్రాంగం గానీ ఇప్పటివరకు సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో తమ కష్టాలను ఎవరికీ చెప్పుకోవాలో తెలియక నిరాశకు గురవుతున్నామని తెలిపారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారానికి కూతవేటు దూరంలో ఉన్న పక్క గ్రామమైన రెడ్డిగూడెంలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడం పట్ల గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి భక్తుల సౌకర్యాలపై చూపుతున్న శ్రద్ధ, గ్రామ ప్రజల తాగునీటి సమస్యపై ఎందుకు లేదని వారు ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి, పైప్‌లైన్ మరమ్మత్తులు, బోరు రిపేర్లు, ట్యాంకు పరిశీలన చేపట్టి గ్రామానికి నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని రెడ్డిగూడెం గ్రామస్తులు గట్టిగా కోరుతున్నారు.

# సిపిఎం అంటేనే హత్య రాజకీయాలకు,రక్తపాతానికి మారుపేరు

- విలువలు కలిగిన నేతలకు సీపీఎంలో స్థానం లేదు
- రక్తం పారే ప్రాంతంలో నీళ్లు పారిస్తున్న అపరభగీరథుడు భట్టి విక్రమార్క
- హత్యా రాజకీయాలకు కేంద్రంగా సీపీఎం
- విలేకర్ల సమావేశంలో పాల్గొన్నా ఐదు మండలాల అధ్యక్షులు



**బోనకల్,జనవరి05,(డీడీ9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పై సిపిఎం పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీవ్రంగా ఖండించారు,స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, చింతకాని మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర రావు,ముదిగొండ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్‌బాబు,ఎర్రుపాలెం మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎం ముఠా రాజకీయాలు నచ్చకనే దూరం పెట్టిన ప్రజలు సామినేని హత్యలో సూత్రధారులు,పాత్రధారులు ఎంతో కాలం దాక్కోలేరన్నారు,ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో హత్యా రాజకీయాలను ప్రేరేపించి రక్తపాతాన్ని సృష్టించేది సీపీఎం నేతలేన్నారు,రక్తపాతానికి మారుపేరు సీపీఎం అని, మిమ్ములను మీరే చంపుకొని,మీ కార్యకర్తలను మీరే కేసుల్లో ఇరికించి దశాబ్దాల పాటు రాజకీయం పబ్బం గడుపుకునే సంస్కృతి సీపీఎం నేతలదని వారన్నారు,ఈ తరహా రాజకీయాలతో జిల్లా ప్రజలు, మీ పార్టీ కేడర్ విసిగి వేసారి మిమ్ములను ఛీ కొట్టి మూలన కూర్చోబెట్టారని, ఇదే తరహాలో మీరు హత్యా,కుట్ర రాజకీయాలకు పాల్పడితే ప్రస్తుతం పిడికెడు గ్రామాల్లో ఉన్న ఈ కొద్దీ బలం కూడా కనుమరుగు అవుతుంది తస్మాత్ జాగ్రత్తన్నారు,ఈ తరహా రాజకీయాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమన్నారు,సీపీఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్ తన స్వగ్రామమైన బోనకల్లు మండలం నారాయణపురంలోనే పార్టీ అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించుకోలేకపోయారని ఇదొక్క ఉదాహరణ చాలు మధిర నియోజకవర్గంలో మీకున్న ప్రజాదరణ ఎలాంటిదో తెలిసిపోతుందన్నారు. పాతర్లపాడుకు చెందిన సామినేని రామారావు ఓ మంచి నేత శాంతి కాముకుడు. మీ దుర్మార్గపు హత్యా రాజకీయాలు భరించలేక సామినేని రామారావు, మీ నుంచి చాలా దూరంగా ఉన్నారన్న సంగతి నియోజకవర్గ ప్రజలకు, మీ పార్టీ కేడర్ కు స్పష్టంగా తెలుసు. మీ పార్టీలో విలువలు కలిగిన నేతలు మీ సెటిల్మెంట్, కిరాయి, హత్య రాజకీయాలు నచ్చక దూరంగా వెళ్లిపోయిన సంగతి నియోజకవర్గమంతా తెలుసనని అన్నారు. సీపీఎం అంటే హత్యారాజకీయాలకు రక్తపాతానికి మారుపేరుగా మారింది. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో హింసాత్మక ఘటనలనే ప్రేరేపిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోంది. బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతూ.. ఆర్థిక దోపిడీకి సీపీఎం నాయకులు కేంద్రంగా మారారు. సీపీఎం అంటేనే మాఫియా ముఠాలా చెలరేగిపోతున్నారు. సామినేని రామారావు హత్యలో సూత్రధారులు, పాత్రధారులు ఎవరు అనేది తేలేవరకు మాట్లాడవద్దన్న ఏకైక లక్ష్యంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మౌనంగా ఉన్నారని తెలిపారు,రామారావు హత్యలో పాల్గొన్న దోషులు ఎంతో కాలం తప్పించుకు తిరుగులేరని,సీపీఎం పార్టీ కోసం దశాబ్దాలుగా ఆస్తులు అమ్ముకొని విలువలు కట్టుబడి రాజకీయాలు చేస్తున్న వారిని పక్కన పెట్టారన్నారు,అదే సమయంలో నేర చరిత్ర, హత్య రాజకీయాలు, గతంలో పనిచేసిన పార్టీలో నిధుల దోపిడీ, ఆ పార్టీ నుంచి బహిష్కరణ చరిత్ర కలిగిన ఇతర జిల్లాల నుంచి వచ్చిన నున్నా నాగేశ్వరరావు నేర చరిత్ర కలిగిన బండి రమేష్ వంటి వ్యక్తులకు పార్టీ కీలక పదవులు కట్టబెట్టారంటే సీపీఎం పార్టీలో విలువలు ఏ మేరకు ఉన్నాయో అర్థమవుతుందన్నారు,అభివృద్ధికి ఆమడ దూరంలో, నిత్యం హత్యా రాజకీయాలు, దొమ్మీలు, పోలీస్ కేసులు, కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉన్న నియోజకవర్గాన్ని అభివృద్ధి బాట పట్టించిన మహా నాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు,గాంధీ మహాత్ముడు చూపించిన శాంతి మార్గాన్ని ఎంచుకొనీ మధిర నియోజకవర్గమే తన రాజకీయ క్షేత్రంగా మార్చుకున్న దీశాలి భట్టి విక్రమార్క,అభివృద్ధి ఆయుధంగా చేసుకొని కాలికి బలపం కట్టుకొని పల్లె పల్లెకు తిరిగి 20 ఏళ్ల వ్యవధిలో రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దిన ఘనత భట్టి విక్రమార్కకుదక్కుతుందన్నారు,ఈరోజు మధిర నియోజకవర్గంలో పల్లె పల్లెన రహదారులు, పరిశుభ్రమైన తాగునీరు,సాగునీటి వసతి,ఉన్నత విద్యాసంస్థల తో అభివృద్ధికి మారుపేరుగా విలసిల్లుతుంది అంటే అది కేవలం భట్టి విక్రమార్క గారి కృషి మాత్రమేన్నారు,ఒకనాడు గొడవలు,ఘర్షణలు, కక్ష్య పూరిత మధిరను అభివృద్ధిలోకి నడిపించారు. కక్ష్యపూరిత రాజకీయల నుంచి మధిరను ఆదర్శవంతమైన ప్రాంతంగా మలిచారని,ప్రతి గ్రామానికి రోడ్లు,తాగు,సాగు నీరు అందించి ప్రతి చేతికి పని కల్పించి.. ఆర్థిక సాధికరత సాధించేలా ప్రణాలికలు అమలు చేసిన దార్శనిక నాయకత్వం భట్టి విక్రమార్కదన్నారు.ప్రతి పొలానికి నీళ్లు అందితే.. ఏడాదంతా వ్యవసాయం నడిస్తే.. పగలు,ప్రతీకారాలు, గొడవలు,ఘర్షణ లేని వాతావర ణం ఏర్పడి ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని దార్శనికంగా ఆలోచన చేసి నదులు, ఏరులుపై ఆనకట్టలు కట్టిన అభినవ కాటన్ మన భట్టి విక్రమార్క అని అన్నారు,సుమారు 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో చిన్న పోలీసు కేసు కూడా నమోదు కాని,మచ్చలేని విలువలు కలిగిన రాజకీయ జీవితం భట్టి విక్రమార్కదనీ పత్రికా సమావేశంలో తెలియజేశారు .ఈ సమావేశంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,చింతకాని మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కోప్పుల గోవిందరావు,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబు రావు,ఎర్రుపాలెం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తల్లపురెడ్డి నాగిరెడ్డి,కృష్ణాపురం మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,తూటికుంట్ల సర్పంచ్ తుల్లూరి లక్ష్మీనరసయ్య,రావినూతల సర్పంచ్ భూక్యా భద్రు నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జమాలుద్దీన్ ఉన్నారు.



# చిన్నారులకు ఏకరూప దుస్తులు పంపిణి చేసిన సర్పంచ్ చింతల చెరువు కోటేశ్వరరావు

**బోనకల్,జనవరి 05,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో గల 1,2,3 అంగన్వాడి కేంద్రాలను సోమవారం పెద్దబీరవల్లి గ్రామ సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు ,ఉప సర్పంచ్ పెద్దప్రోలు రామరావు, పంచాయితీ కార్యదర్శి తలుపుల రాము సందర్శించారు,అంగన్వాడి కేంద్రంలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు,గర్భిణీ,బాలింతలకు అందించే సేవల గురించి తెలుసుకున్నారు,అనంతరం ఫ్రీ స్కూల్ చిన్నారులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఉసికల స్వరూపరాణి,మేడ నాగలక్ష్మి,కేంద్రాల ఆయాలు,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా కొనసాగుతున్న ఎంపిఎల్

**మహాదేవపూర్ జనవరి 5( డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాదేవపూర్ ప్రీమియర్ లీగ్ ( ఎంపిఎల్ ) క్రికెట్ టోర్నమెంట్ క్రీడాభిమానుల మధ్య విశేష ఉత్సాహాన్ని నింపుతోంది. స్థానిక క్రీడా మైదానంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌కు మండలంతోపాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన జట్లు పోటీపడుతూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రతిరోజూ జరుగుతున్న మ్యాచ్‌లలో యువకులు ఉత్సాహంగా పాల్గొంటూ తమ ప్రతిభను చాటుతున్నారు. హోరాహోరీగా సాగుతున్న పోరాటాలు,అద్భుతమైన బ్యాటింగ్,కట్టుదిట్టమైన బౌలింగ్‌తో మ్యాచ్‌లు ఆసక్తికరంగామారుతున్నాయి. పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు హాజరై ఆటగాళ్లకు ప్రోత్సాహం అందిస్తున్నారు.ఈ టోర్నమెంట్ ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందడంతో పాటు, గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభకు వేదిక లభించిందని నిర్వాహకులు తెలిపారు. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగే మ్యాచ్‌లతో మహాదేవపూర్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ మరింత ఉత్సాహంగా కొనసాగుతుంది. సోమవారం నాడు మహదేవపూర్ పోలీస్, రెబల్ జట్ల మధ్య జరిగిన పోటీలో మొదటగా బ్యాటింగ్ చేసిన మహాదేవపూర్ పోలీస్ జట్టు పది ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి 135 పరుగులు సాధించగా, రెబల్ జట్టు 10 ఓవర్లలో కేవలం 124 పరుగులు మాత్రమే సాధించింది. అధ్యంతం హోరాహోరిగా ఉత్కంట భరితంగా సాగిన పోటీలో పోలీస్ జట్టు 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. పోలీస్ జట్టు లో టిజి ఎస్పీ కానిస్టేబుల్ 31 బంతుల్లో 72 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

# ఈనెల 8న భద్రాచలంలో 'ఫుడ్ లైసెన్స్' మేళా

- ఐటీడీఏ గిరిజన భవనంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: ఐటీడీఏ పీఓ బి. రాహుల్



**భద్రాచలం, జనవరి 05 (డిడి9 వార్త)**

భద్రాచలం పట్టణం మరియు పరిసర గ్రామాల్లోని ఆహార వ్యాపారులకు అవసరమైన లైసెన్సులు, రిజిస్ట్రేషన్ల కోసం ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం జిల్లా ఆహార పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో ఈ 'ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా' (FSSAI) లైసెన్స్ & రిజిస్ట్రేషన్ మేళా జరగనుంది.

**అవగాహనే ప్రధాన ఉద్దేశం**

ఆహార వ్యాపారులందరూ తప్పనిసరిగా FSSAI నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించడమే ఈ మేళా లక్ష్యమని పీఓ పేర్కొన్నారు. వ్యాపారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఒకే చోట సులభంగా సేవలు అందించేందుకు ఈ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ మేళాలో కింది సేవలు అందుబాటులో ఉంటాయి:

**కొత్త FSSAI రిజిస్ట్రేషన్లు.**

పాత లైసెన్స్‌ల నూతనీకరన లైసెన్స్‌లలో మార్పులు, చేర్పులు ఉంటాయి.

**ఎవరెవరు హాజరుకావాలి**

హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, బేకరీలు, కిరాణా దుకాణాలు, మాంసం, చేపల విక్రయ కేంద్రాలు, పాల ఉత్పత్తుల విక్రయదారులు, ఫుడ్ స్టాల్స్, వీధి ఆహార విక్రయదారులు (Street Vendors), క్యాటరింగ్ యూనిట్లు నడిపేవారు ఈ మేళాకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

**తీసుకురావాల్సిన పత్రాలు**

రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకునే వ్యాపారులు తమతో పాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో మరియు ప్రస్తుతం నిర్వహిస్తున్న షాపు ఫోటోలను వెంట తీసుకురావాలని పీఓ తెలిపారు.

**నిబంధనలు పాటించకుంటే చర్యలు**
**ఐటీడీఏ పీఓ బి రాహుల్**

FSSAI లైసెన్స్ లేకుండా ఆహార వ్యాపారం చేయడం చట్టరీత్యా నేరమని పీఓ హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, కావున భద్రాచలం ప్రాంతంలోని వ్యాపారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారాలను రిజిస్టర్ చేసుకోవాలని ఆయన కోరారు.

# ఉపయోగంలో లేని బావుల పునరుద్ధరణ

- వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ
- బావుల వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు
- గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి-కొండ



**బోనకల్,జవనరి05,(డీడీ9 వార్త):**

బోనకల్ గ్రామంలో వివిధ కాలనీల్లో పాడుపడి నిరుపయోగంగా మారిన బావులను గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి,ఉప సర్పంచ్ బానోతు కొండ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడతామని అధికారులు సహకరించాలని వారు కోరారు. గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగాలంటే ప్రస్తుతం ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.చాలా సంవత్సరాలుగా సంరక్షణ లేక పాడుపడ్డ బావుల్లో మట్టి,చెత్త పేరుకుపోయి నీరు వినియోగానికి అనర్హంగా మారిందని తెలిపారు.ఈ బావులను శుభ్రపరిచి,అవసరమైన మరమ్మత్తులు చేపట్టి మళ్లీ ఉపయోగంలోకి తీసుకొస్తామని తెలిపారు.

అలాగే కొన్ని బావుల వద్ద భద్రతా చర్యలు లేక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.బావుల చుట్టూ ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు చేపడతామని, గ్రామంలోని ప్రతి నీటి వనరును సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.

ప్రభుత్వం నుంచి అందే నిధులను సక్రమంగా వినియోగిస్తూ బావుల అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తామని సర్పంచ్ బానోతు జ్యోతి,ఉప సర్పంచ్ బానోతు కొండ హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలు కూడా నీటి వనరుల సంరక్షణలో భాగస్వాములై బావుల్లో చెత్త వేయకుండా సహకరించాలని కోరారు.ఈ పరిశీలన వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,అధికారులు పాల్గొన్నారు.సర్పంచ్ తీసుకుంటున్న చర్యలను గ్రామ ప్రజలు అభినందిస్తూ,తాగునీటి సమస్య పరిష్కారానికి ఇది మంచి ముందడుగని పేర్కొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే రేగా విమర్శలు

- మాజీ ఎమ్మెల్యే తీరుపై బూర్గంపాడు పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోతిరెడ్డి ఫైర్
- పాయం వెంకటేశ్వర్లు హయాంలోనే నియోజకవర్గ ప్రగతి
- కాంగ్రెస్ పథకాలకు ప్రజల బ్రహ్మరథం



**బూర్గంపాడు, జనవరి 05 (డి డి9 వార్త)**

పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అసూయతో విషం చిమ్ముతున్నారని బూర్గంపాడు పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రగతిపై రేగా కాంతారావు చేస్తున్న విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు పినపాక నియోజకవర్గం పాయం వెంకటేశ్వర్లు గారి హయాంలోనే అభివృద్ధి చెందిందనేది జగమెరిగిన సత్యమని పోతిరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను సాధించడంలో పాయం చేసిన కృషిని నియోజకవర్గ ప్రజలు ఎప్పటికీ మరువలేరని గుర్తుచేశారు.కిన్నెరసాని ప్రాజెక్టు కాలువల ద్వారా రైతుల పొలాలకు సాగునీరు అందించిన ఘనత కూడా పాయం వెంకటేశ్వర్లు గారికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పథకాలే గెలుపు గుర్రాలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన పేదలకు సన్నబియ్యం పంపిణీ మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం , అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డుల జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రజల మనసు గెలుచుకున్నాయని ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు అఖండ మెజారిటీ ఇచ్చి, అత్యధిక సర్పంచ్ స్థానాలను అందించడమే దీనికి నిదర్శనమని చెప్పారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉండి కూడా, రేగా కాంతారావు ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని ఎద్దేవా చేశారు.

ఈ సమావేశంలో బూర్గంపాడు సర్పంచ్ మందా నాగరాజు, సారపాక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, బిబ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కన్నేపల్లి శివ, భజన ప్రసాద్, దగ్గుపల్లి ప్రభాకర్, తిరుమల రాంబాబు, దేగల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు



# విశ్వబ్రాహ్మణ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్

**ఖమ్మం/బోనకల్,జవనరి05,(డీడీ9 వార్త):**

విశ్వబ్రాహ్మణ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులు మీదుగా ఆవిష్కరించారు,ఈ సందర్భంగా కలెక్టర్ సంఘం సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు జిల్లా మహిళా అధ్యక్షురాలు గోవిందమ్మ,బోనకల్ మండల అధ్యక్షులు వజ్రాల సత్యనారాయణ,జొన్న బత్తుల ప్రసాద్బ్బార్గుల అప్పచారి,పిన్నం నరేష్,ఈశ్వర చారి కోటేశ్వరరావు పాల్గొన్నారు.



# గొర్రెల మేకలకు ఉచిత నట్టల మందుల పంపిణీ చేసిన సర్పంచ్ భద్రు

**బోనకల్,జవనరి05,(డీడీ9 వార్త):**

తెలంగాణ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గొర్రెల మేకల నట్టల నివారణ కార్యక్రమంలో సోమవారం రావినూతల గ్రామంలో మండల పశువైద్యులు డాక్టర్ అన్వేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భూక్యా భద్రునాయక్ హాజరై ఆయన చేతుల మీదుగా గొర్రెలకు,మేకలకు మందులు వేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొండపాటి సత్యనారాయణ,గొర్రెల మేకల పెంపకం దారులజిల్లా కమిటీ సభ్యులు జోనిబోయిన గురవయ్య,

గొర్రెల పెంపకందారుల సంఘం గ్రామ అధ్యక్షులు దుద్దుకూరి మోహనరావు,గమిడి పరశురాం,ఆవుల కోటేశ్వరరావు,గమిడి తిరుపతి,తెల్లబోయిన వీరయ్య,

మా సిబ్బంది బొడ్డుపల్లి వెంకటనారాయణ,గోపాలమిత్ర షేక్ నాగులమీరా,పశుమిత్ర బంధం త్రివేణి,తెల్లబోయిన కృష్ణవేణి పాల్గొన్నారు.

# రహదారిపై గుంతలను పూడ్పించిన సర్పంచ్..

**మణుగూరు. జనవరి 5 (డి డి 9వార్త)**

మండలంలోని కొత్తగూడెం మణుగూరు ప్రధాన రహదారి పై గల తోగ్గుడెం గ్రామం నుండి మణుగూరు రైల్వే స్టేషన్ కు వెళ్ళే రహదారి గుంతలమయం గా మారి ప్రయాణానికి ఇబ్బంది కరం గా మారడంతో సోమవారం నాడు తోగ్గుడెం గ్రామపంచాయతీ సిబ్బంది తో కలిసి సర్పంచ్ మడకం. కృష్ణ దగ్గర ఉండి గుంతలను పూడ్పించడం జరిగింది.



రాత్రి వేళల్లో ఈ రహదారి గుండా రైల్వే స్టేషన్ కు వెళ్లాలంటే ఎంతో ఇబ్బంది పడుతున్నారని, కొన్ని సందర్భాలలో ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయని గ్రామస్థులు తెలిపారు. సర్పంచ్ చేసిన పనికి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.


# జిల్లా పెన్షన్స్ సంఘ నాయకుల హౌస్ అరెస్ట్

**చింతకాని,జనవరి05,(డీడీ9 వార్త):** మండలపరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటిశాంతయ్యను,పాతర్లపాడు గ్రామానికి చెందినరిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ కంచుమర్తి

పుల్లయ్యను వారి ఇళ్ల వద్ద నిద్రలోనే హౌస్ అరెస్టు చేశారు.జిల్లా పెన్షనర్ సంఘ బాధ్యులైన వారిద్దరిని సోమవారం హైదరాబాదులో జరిగే ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ఉండేందుకు వారిని అరెస్టు చేయడం జరిగింది.చింతకాని ఎస్సై వీరేంద్ర ఆదేశాలతో చింతకాని పోలీసులు అరెస్టు చేశారు, హౌస్ అరెస్టు పట్ల రాష్ట్ర పెన్షనర్ సంఘం కన్వీనర్ కోహెద్ చంద్రమౌళి,కో కన్వీనర్ జయరాం,జిల్లా కన్వీనర్ మారుతి రామారావు,పి.ఆర్.టి.యు, యు.టి.ఎఫ్, ఏ.పీ.టీఎఫ్ సంఘాలు,జిల్లా పెన్షనర్ సంఘాలు ఖండించాయి.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా 39 సంవత్సరాలు కష్టపడి పని చేశారు,వారు దాచుకున్నటువంటి గ్రాటివిటీ,కమిషన్, జిపిఎఫ్,ఈఎల్ ఎన్కాష్ మెంట్ వంటివి ఇవ్వకుండా, దరిదాపు రిటైర్మెంట్ 24 నెలలు అయినప్పటికీ ఇంతవరకు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వివరించారు.రిటైర్మెంట్టైనా మరుసటి రోజునే ఇవ్వవలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ 24 నెలలు గడిచిన ఇవ్వకపోవడం శోచనీయమన్నారు.63 సంవత్సరాల వయసులో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే పోలీసుల ద్వారా రాష్ట్రప్రభుత్వం ఎక్కడకక్కడ అరెస్టు చేయటం మంచి పద్ధతి కాదని వారు తెలిపారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఏకకాలంలో విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.







# భక్తులతో మర్యాదగా నడుచుకోవాలి

**భద్రాచలం, జనవరి 5 (డిడి9 వార్త)** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో సోమవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి దామోదరరావు ఆకస్మికంగా ప్రచారశాఖా మరియు వస్త్రాల విక్రయ కౌంటర్లను తనిఖీ చేశారు. కౌంటర్లలో జరుగుతున్న కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించిన ఆయన, సేవల నిర్వహణ తీరుపై సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది భక్తులతో మర్యాదపూర్వకంగా, సౌమ్యంగా నడుచుకోవాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని ఈవో స్పష్టం చేశారు. అలాగే వస్త్రాల కౌంటర్ నుంచి ఆలయ వస్త్రాల విక్రయాన్ని మరింత పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని, సేల్స్‌ను అధికంగా ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు.

తనిఖీ అనంతరం కౌంటర్ల వద్ద ఉన్న భక్తులను కలిసి వారి అభిప్రాయాలు, సూచనలను ఈవో నేరుగా తెలుసుకున్నారు. భక్తుల సంతృప్తే లక్ష్యంగా ఆలయ సేవలను మరింత మెరుగుపరుస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# స్కూటీ అదుపుతప్పి పడటంతో బయటపడ్డ 'గంజాయి' గుట్టు

- **పోలీసులను చూసి పారిపోతూ పట్టుబడ్డ నిందితుడు..**
- **15 కిలోల గంజాయి స్వాధీనం**
- **సారపాక సెంటర్‌లో ప్రమాదం..**

**బూర్గంపాడు జనవరి 5 డిడి9 వార్త** సారపాక సెంటర్ వద్ద సోమవారం ఉదయం జరిగిన ఒక రోడ్డు ప్రమాదం భారీ గంజాయి స్మగ్లింగ్‌ను బయటపెట్టింది. పోలీసుల తనిఖీలను చూసి భయంతో పారిపోయే ప్రయత్నంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడటంతో ఈ ఉదంతం వెలుగుచూసింది. ఈ ఘటనకు సంబంధించి అధికారులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.

**వివరాల్లోకి వెళ్తే....**

సీలేరు ప్రాంతం నుండి కృష్ణా జిల్లా జగ్గయ్యపేట వైపు ఒక స్కూటీపై ఇద్దరు వ్యక్తులు గంజాయిని తరలిస్తున్నారు. మార్గమధ్యలో సారపాక సెంటర్ వద్ద పోలీసుల పహారాను గమనించిన నిందితులు, పట్టుబడతామనే భయంతో స్కూటీని వేగంగా పోనిచ్చారు. ఈ క్రమంలో వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే స్కూటీ వెనుక కూర్చున్న గూటి నాగరాజు అనే వ్యక్తి అక్కడి నుండి చాకచక్యంగా తప్పించుకుని పారిపోయాడు.

స్కూటీ నడుపుతున్న వ్యక్తిని పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని జగ్గయ్యపేట మండలానికి చెందిన కన్నెగంటి ఈశ్వర్ గోపీనాథ్‌గా గుర్తించారు. వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో తరలిస్తున్న సుమారు 15 కేజీల గంజాయి బయటపడింది. దీని విలువ మార్కెట్‌లో సుమారు రూ. 7,65,000/ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.సీలేరు నుంచి జగ్గయ్యపేటకు ఈ గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు నిందితుడు విచారణలో అంగీకరించాడు.పోలీసులు కేసు నమోదు చేసి, పరారైన నాగరాజు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడి వద్ద నుండి గంజాయితో పాటు స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు ఉన్నతాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.



# పురగిరి క్షత్రియ( పెరిక) కుల అభివృద్ధికి పాటుపడతా



**కరకగూడెం జనవరి 6, డి డి 9 వార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆదివారం అత్యంత వైభవంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెరిక సంఘం అధ్యక్షునిగా పూజారి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద గల భవాని ఫంక్షన్ హాల్ నందు జరిగిన కార్యక్రమానికి పెరికకుల రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి ముత్తయ్య గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర పెరికకుల అతిరథ మహారథులు అయినా రిటైర్డ్ ప్రొఫెసర్ తిప్పని సిద్ధులు గారు, లక్కర్సు ప్రభాకర్ వర్మ గారు, అంకత ఉమామహేశ్వరరావు గారు, బొలిశెట్టి రంగారావు గారు, ఆక రాధాకృష్ణ గారు, సాయిని నరేందర్ గారు, ఈ సమావేశానికి హాజరైనారు. ముఖ్యంగా కానుగంటి శ్రీనివాస్ గారి దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరు పెరిక కులంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సోదరీమణులకు 41 కుట్టుమిషన్లను ఉచితంగా పంపిణీ చేసి కులం పట్ల వీరి ఔదార్యాన్ని చాటారు. కొత్తగూడెం జిల్లా లో గల అన్ని గ్రామాలలో పెరికకుల బాంధవులను కొన్ని రోజులుగా కలుసుకొని రాష్ట్రంలోని పరిస్థితులను తెలియజేయడంలో రాష్ట్ర నాయకులు సఫలీకృతులయ్యారు. అత్యంత వైభవంగా జరిగిన జిల్లా అధ్యక్ష మరియు పాలకమండలి కార్యక్రమంలో ఇటీవల పంచాయతీ ఎన్నికలలో గెలిచిన పెరికల ఉపసర్పంచులను, వార్డు సభ్యులను సన్మానించుకున్నారు అలాగే పాలక్యమండలి సభ్యులను కూడా సన్మానించుకున్నారు ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన రాష్ట్ర కుల సంఘ నాయకులు హాజరైనారు

# మేడారం జాతర నేపథ్యంలో రహదారి ఆక్రమణల తొలగింపు

- **ప్రధాన రహదారి నుంచి 12 అడుగుల దూరంలోనే దుకాణాలు ఏర్పాటు**
- **కలెక్టర్–ఎస్పీ సమన్వయంతో రాత్రి వేళ చర్యలు**
- **వ్యాపారులతో సౌమ్యంగా మాట్లాడి అవగాహన కల్పించిన అధికారులు**
- **భక్తుల సురక్షిత రాకపోకలే లక్ష్యంగా చర్యలు**
- **హరిత హోటల్ క్రాస్ నుంచి ఐటీడీఏ క్యాంపు వరకు రహదారి విస్తరణ**
- **రోడ్డు మళ్లీ ఆక్రమణకు గురికాకుండా నిరంతర తనిఖీలు**
- **ప్రత్యేక పోలీసు బృందం ఏర్పాటు – ఎస్పీ ఆదేశాలు**
- **లక్షలాది భక్తుల రాక దృష్ట్యా కట్టుదిట్టమైన ఏర్పాట్లు**

**ఏటూరునాగారం, జనవరి 5 (డీడీ9 వార్త):** మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మహా జాతర సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో రహదారి భద్రత,వాహనాల సాఫీ రాకపోకలు,భక్తుల సురక్షిత ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకొని రహదారి ఆక్రమణ దుకాణాలపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. సోమవారం రాత్రి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మరియు జిల్లా పోలీసు అధికారి కేకన్ సుధీర్ రామనాథ్ స్వయంగా రంగంలోకి దిగిపోయి, రోడ్డుపై ఆక్రమణ చేసి ఏర్పాటు చేసిన దుకాణాలను ప్రధాన రహదారి నుంచి 12 అడుగుల దూరంలో తమ నిర్ధిష్ట స్థానాలకు వెనక్కి మార్పించే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అధికారులు వ్యాపారులతో సౌమ్యంగా, మర్యాదపూర్వకంగా మాట్లాడి, మేడారం జాతర సమయంలో ఏర్పడే విపరీతమైన భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపడుతున్నామని వివరించారు. భక్తులు కాలినడకన జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి గద్దెలకు చేరుకునే సమయంలో పిల్లలు, మహిళలు ఇబ్బందులు పడకుండా రహదారి విస్తరణ అత్యంత అవసరమని తెలిపారు. హరిత హోటల్ క్రాస్ నుంచి ఐటీడీఏ క్యాంపు కార్యాలయం వరకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న దుకాణాలను క్రమబద్ధంగా వెనక్కి జరిపించడంతో రహదారి విస్తరణ సక్రమంగా పూర్తయ్యింది. వ్యాపారులు కూడా అధికారుల సూచనలను అర్థం చేసుకొని సహకరించడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు.ఈ సందర్భంగా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ స్థానిక పోలీసు అధికారులకు, రహదారి మళ్లీ ఆక్రమణకు గురికాకుండా నిరంతర తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అదనంగా ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ములుగు డీఎస్పీ రవీందర్, ఓఎస్డీ, ఆర్డీఓ, తహశీల్దార్ల బృందం, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



